News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :312 | ఖమ్మం | మంగళవారం డిసెంబర్ 23, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# మహిళా సర్పంచ్‌లున్న గ్రామాల్లో ఇంకా పతి సంస్కృతి కొనసాగుతుందా?

- భార్య సర్పంచ్ అయితే.. భర్తల పెత్తనం దేనికి?
- ఈసారి నుంచైనా పతి పంథా మారుతుందా?
- అధికారం మహిళా నేతల చేతుల్లోనే ఉంటుందా?
- మళ్లీ.. ఊళ్లలో పరోక్షంగా భర్తలే అన్నీ తామై వ్యవహరిస్తారా?
- సర్పంచ్ ప్రమాణస్వీకారాలకు కౌంట్‌డౌన్ మొదలవడంతో గ్రామాల్లో కొత్త చర్చ

**గ్రామ పంచాయతీల్లో మహిళా రిజర్వేషన్ల వల్ల మహిళలు సర్పంచ్‌లుగా గెలుస్తున్నా, క్షేత్రస్థాయిలో వారి భర్తల ఆధిపత్యం కొనసాగడం ఓ సామాజిక సవాల్‌గా మారింది. ఇకనైనా ఈ పరిస్థితి మారుతుందా? లేదా?**

ప్రభుత్వాలు ఇప్పుడు సర్పంచ్ పతి సంస్కృతిపై సీరియస్‌గా ఉన్నాయి. అధికారిక సమావేశాలకు వారికి బదులుగా భర్తలు హాజరైతే.. వారిపై చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే.. ఎంతమంది భర్తలు ఈ నిబంధనలను పాటిస్తారనేదే పెద్ద ప్రశ్న.
చెక్ పవర్ మహిళా సర్పంచ్‌లకే ఉంటుంది. సంతకం పెట్టే అధికారం వారిదే కాబట్టి, పరిపాలనపై నియంత్రణ వారిదే ఉంటుందా? అనే చర్చ జరుగుతోంది. ఎందుకంటే.. మహిళలు సర్పంచ్‌లుగా గెలిచిన గ్రామాల్లో.. వారి భర్తలే తామే అన్నీ ముందుండి నడిపించాలని చూస్తుంటారు. ఎన్నికల ఖర్చు అంతా భర్తలే భరించడం వల్ల, గెలిచిన తర్వాత అధికారం తమదే అన్న ధీమా వారిలో ఉంటోంది. కానీ.. అధికారికంగా, ప్రజలు ఎన్నుకున్నది మహిళలనే. కాబట్టి.. అధికారం కూడా వారి దగ్గరే ఉండాలనే డిమాండ్ వినిపిస్తోంది.పోలీస్ స్టేషన్లు, మండల ఆఫీసుల చుట్టూ తిరగడం మహిళలకు ఇబ్బందిగా ఉంటుందనే నెపంతో భర్తలు ఆ బాధ్యతలను తీసుకుంటున్నారు. దీనివల్ల తెలియకుండానే పవర్ భర్తల చేతుల్లోకి వెళ్తోంది. కానీ.. ఈ కార్యకలాపాల్లో వారిని కూడా భాగస్వామ్యం చేయాలనే వాదనలు వినిపిస్తున్నాయ్. ప్రజలు కూడా సర్పంచ్‌ను కాకుండా ఆమె భర్తను సంప్రదిస్తే.. ఈ పతి సంస్కృతి ఇలాగే కొనసాగుతుంది. అందువల్ల పరిస్థితుల్లో మార్పు రావాలి. భర్తలు సహాయకులుగా ఉండి, నిర్ణయాధికారం మహిళలకే వదిలేసినప్పుడే.. అసలైన మహిళా సాధికారత సాధ్యమవుతుంది.

## భర్తను హత్య చేసి... గుండెపోటుగా చిత్రీకరణ

ప్రియుడు, మరొకరితో కలిసి భార్య ఘాతుకం

వివాహేతర సంబంధం వద్దన్నందుకే.. నిందితుల అరెస్టు



యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళ.. అతడి మోజులో పడి కట్టుకున్న భర్తను దారుణంగా కడతేర్చింది. తమ సంబంధానికి అడ్డొస్తున్నాడని ప్రియుడు, అతడి స్నేహితుడితో కలిసి హతమార్చింది. ఆపై గుండెపోటుతో మరణించాడంటూ కట్టుకథ అల్లి పోలీసులు, బంధువులను ఏమార్చేందుకు యత్నించింది. పోలీసుల దర్యాప్తులో

వివరాలు 2లో..

## సోనియా, రాహుల్ గాంధీ లకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు



నేషనల్ హెరాల్డ్? కేసులో ట్రయల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్ పై స్పందించాలని కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కి ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. డిసెంబర్ 16 న ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వు పై స్టే కోరుతూ ఈడి దాఖలు చేసిన పిటిషన్ పై జస్టిస్ రవీంద్ర దూదేజా నోటీసులు

వివరాలు 2లో..

## వాళ్లు కట్టిన కాళేశ్వరం వారి పాలనలోనే కూలింది



- 'పాలమూరు' ప్రాజెక్టు 90% పూర్తిచేసి ఉంటే ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా?
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో ఉత్తమ్

"వారే డిజైన్ చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి పాలనలోనే కూలింది. రూ.80 లక్షల కోట్ల అప్పు నిరుపయోగమైంది. తలదించుకోకుండా దాని గురించే మాట్లాడుతున్నారు.

వివరాలు 2లో..

## సామాన్యు లను దోచు కోవడానికి మోదీ ప్రభుత్వం ఏ అవకాశాన్నీ వదలడం లేదు ఖర్గే



న్యూ ఢిల్లీ : కేంద్రం లోని మోదీ సర్కార్ ఈ ఏడాది లోనే మరోసారి రైల్వే ఛార్జీలను పెంచి ప్రజల పై మరో భారాన్ని మోపింది. దీంతో సామాన్య ప్రజలను దోచుకోవడానికి మోదీ ప్రభుత్వం ఏ అవకాశాన్నీ వదలడం లేదని సోమవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో మండి పడ్డారు.

వివరాలు 2లో..

## బంగ్లాదేశ్ లో మరో స్టూడెంట్ లీడర్ కాల్చివేత..

- ఎన్‌సీపీ నేత మహమ్మద్ షిక్దర్ తలపై కాల్పులు
- ఉస్మాన్ హాదీ హత్య తర్వాత పెరిగిపోయిన హింసాత్మక ఘటనలు
- ఫిబ్రవరి 2026 ఎన్నికల ముందు దేశంలో పెరుగుతున్న ఉద్రిక్తత



బంగ్లాదేశ్: బంగ్లాదేశ్ లో మరో స్టూడెంట్ లీడర్ పై కాల్పులు జరపడం కలకలం రేపుతోంది. నేషనల్ సిటిజెన్ పార్టీ నేత మెతలెబ్ సిగ్దార్ పై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ప్రస్తుతం అతని పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. ఇటీవల ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ హాదీ హత్యతో ఆందోళనలు హోరెత్తిన వేళ మరోసారి ఇలాంటి ఘటన జరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ కాల్పుల్లో హాదీ గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందిన విషయం తెలిసిందే. ఇటీవల ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ హాదీ హత్యతో ఆందోళనలు బంగ్లాదేశ్ వ్యాప్తంగా ఆందోళనలు హోరెత్తాయి. హాదీ మద్దతుదారులు, విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. దేశవ్యాప్తంగా

వివరాలు 2లో..

## హైదరాబాదులో ముగిసిన శీతాకాల విడిది... ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము

- ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది
- హైదరాబాద్ పర్యటన ముగించుకుని సోమవారం ఢిల్లీకి తిరుగుపయనం
- హకీంపేట ఎయిర్‌పోర్టులో వీడ్కోలు పలికిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి
- పర్యటనలో భాగంగా పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్రపతి

వివరాలు 2లో..



## పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పని చేశాయి




- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రెఫరెండమని కేటీఆర్ చెప్పారని గుర్తు చేసిన మంత్రి
- బీఆర్ఎస్ పార్టీ కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలి ఉందని ఎద్దేవా
- బీఆర్ఎస్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు చేసి ఏ ప్రాజెక్టు పూర్తి చేయలేదని విమర్శ

వివరాలు 2లో..

## 29 నుంచి అసెంబ్లీ




- కృష్ణా, గోదావరి జలాలపై సమగ్ర చర్చ
- ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు?
- మూడు కార్పొరేషన్లుగా జీహెచ్ఎంసీ.. మహానగర విస్తరణపై ఆర్డినెన్స్?
- మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

కృష్ణా, గోదావరి జలాలపై చర్చించేందుకు ఈ నెల 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రాజెక్టులు, నీటి కేటాయింపులు, రాష్ట్ర విభజన తర్వాత ప్రాజెక్టులపై చేసిన వ్యయం ఇలా అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యోచిస్తున్నట్లు సమాచారం. సోమవారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో

వివరాలు 2లో..

## తెలంగాణలో అక్రిడిటేషన్లపై జీవో రిలీజ్

- రిపోర్టర్లకు, డెస్క్ జర్నలిస్టులకు వేర్వేరుగా..
- త్వరలో రాష్ట్ర, జిల్లాస్థాయి కమిటీలు
- 2016 నాటి పాత నిబంధనలను రద్దు
- వాటి స్థానంలో జీవో నంబర్ 252తో కొత్త ఉత్తర్వులు

రాష్ట్రంలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ జారీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, 'తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో నంబర్ 252 ను సోమవారం

వివరాలు 2లో..




## యువత భవిష్యత్‌కు భరోసా కల్పించే విధానాలు మావి

దిగ్గజ కంపెనీలను కించపర్చడం మీ స్థాయికి తగదు

కేసీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు

"రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఇక్కడి యువతకు ఉద్యోగాలు రావొద్దనేదే భారాస పాలసీ. యువత భవిష్యత్‌కు భరోసా కల్పించే విధానాలు మావి. మీ హయాంలో చేసింది తక్కువ.. చెప్పుకొంది ఎక్కువ. మా హయాంలో చేసేదే ఎక్కువ.. చెప్పుకొనేది తక్కువ. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో ఎంవోయూలు చేసుకున్న దిగ్గజ కంపెనీలను కించపర్చడం మంచిది కాదు. ఒక సీనియర్ నాయకుడిగా మీకిది తగదు" అని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి

వివరాలు 2లో..



# తెలంగాణలో అక్రిడిటేషన్లపై జీవో రిలీజ్

- **మొదటి పేజి తరువాయి**

కె.రామ కృష్ణరావు జారీ చేశారు. కొత్త నిబంధనల ప్రకారం రాష్ట్ర స్థాయి (SMAC), జిల్లా స్థాయి (DMAC) అక్రెడిటేషన్ కమిటీల పదవీ కాలం రెండేళ్లుగా నిర్ణయించారు. కొత్త కమిటీలు ఏర్పాటయ్యే వరకు పాతవే కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా అక్రెడిటేషన్ కార్డు, డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డు ఇవ్వనున్నారు. మీడియా కార్డులు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు మాత్రమే పనికివస్తాయిని పేర్కొన్నారు.

**డిజిటల్ మీడియాకు తొలిసారి నిబంధనలు:**
డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ ఇవ్వాలంటే సదరు వెబ్‌సైట్‌కు గత ఆరు నెలల్లో నెలకు కనీసం 5 లక్షల మంది విజిటర్స్ ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మీడియా కేటగిరీలో గరిష్టంగా 10 కార్డులు మాత్రమే ఇస్తారని పేర్కొన్నారు.

**ఎలిజిబిలిటీ క్రైటీరియా:**
**న్యూస్ పేపర్లు:** కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవుతున్న దినపత్రికలే అక్రెడిటేషన్‌కు అర్హులు. PRGI రిజిస్ట్రేషన్ తప్పనిసరి.
**ఎలక్ట్రానిక్ మీడియా:** శాటిలైట్ ఛానళ్లు 50% వార్తా కంటెంట్‌ను కలిగి ఉండాలి. లోకల్ కేబుల్ ఛానళ్లు రోజుకు కనీసం 3 బులెటిన్లు టెలికాస్ట్ చేయాలి.
**జర్నలిస్టుల అర్హత:** స్టేట్ లెవల్ అక్రెడిటేషన్ కోసం డిగ్రీ విద్యార్హత లేదా ఐదేళ్ల అనుభవం ఉండాలి.
నియోజకవర్గ, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి.

**ఫ్రీలాన్స్ & వెటరన్ జర్నలిస్టులు:**
15 ఏళ్ల అనుభవం ఉన్న ఫ్రీలాన్సర్లు, 30 ఏళ్ల అనుభవంతో పాటు 58 ఏళ్లు నిండిన వెటరన్ జర్నలిస్టులు కూడా కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**కమిటీల నిర్మాణం:**
**రాష్ట్ర కమిటీ** (SMAC): మీడియా అకాడమీ చైర్మన్ చైర్మన్‌గా, ఐఅండ్‌పిఆర్ కమిషనర్ కో–చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో వివిధ జర్నలిస్ట్ యూనియన్ల ప్రతినిధులు, పీసీఐ సభ్యులు ఉంటారు.
**జిల్లా కమిటీ (DMAC):** జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, డీపీఆర్వో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

**నిబంధనల ఉల్లంఘన జరిగితే:**
అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కార్డులను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. పోగొట్టుకున్న కార్డుల స్థానంలో డూప్లికేట్ కార్డు కోసం రూ.250 చెల్లించాల్సి ఉంటుంది.

# పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పని చేశాయి

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసి పనిచేశాయని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా మూడింట ఒక వంతు సీట్లు కూడా గెలవలేకపోయాయని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క రెండేళ్ల పాలనకు రెఫరెండమని స్వయంగా కేటీఆర్ పేర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. తమ ప్రభుత్వంపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలు సరికాదని ఆయన అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రెండేళ్ల తర్వాత అధికారంలోకి రాగానే తోలు తీస్తానని కేసీఆర్ చెబుతున్నారని, కానీ ఆ పార్టీ కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలి ఉందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ బలహీనపడిందని, పార్టీ ప్రతిష్ఠను కాపాడుకోవాలనే విషయం కేసీఆర్‌కు అర్థమైందని అన్నారు. కేసీఆర్ బయటకు వచ్చింది పాలమూరు ప్రాజెక్టు గురించి కాదని, బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠ కోసమని విమర్శించారు.బీఆర్ఎస్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు చేసి ఏ ప్రాజెక్టునూ పూర్తి చేయలేదని ఆయన మండిపడ్డారు. 2023 ఎన్నికల సమయంలో ఒక మోటార్ ఆన్‌చేసి పాలమూరు ప్రాజెక్టు జాతికి అంకితమని చెప్పారని, కానీ నీటి కేటాయింపులు, అనుమతులు లేకుండానే ఆ పని చేశారని ఆరోపించారు. పర్యావరణ అనుమతులు తీసుకుంటేనే మన నీళ్లు మనం వాడుకునే పరిస్థితి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# సోనియా, రాహుల్ గాంధీ లకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

**మొదటి పేజీ తరువాయి**

జారీ చేశారు. కాగా, ఈ పిటిషన్ తదుపరి విచారణను 2026 మార్చి 12 నాటికి వాయిదా వేసింది ఢిల్లీ హైకోర్టు. ఈడి తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించగా, గాంధీ తరఫున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ సింఘ్వీ, ఆర్ ఎస్ చీమా హాజరయ్యారు. చట్ట ప్రకారం పరిగణన లోకి తీసుకోవడం కుదరదని ట్రయల్ కోర్టు తీర్పు.

అంతకు ముందు నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణన లోకి తీసుకునేందుకు ఢిల్లీ లోని రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. మనీలాండరింగ్ యాక్ట్ కింద ఈడీ దాఖలు చేసిన ఫిర్యాదును కొనసాగించలేమని కోర్టు అభిప్రాయపడింది. ప్రైవేటు వ్యక్తి చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు జరిపి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసినట్లు ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే అన్నారు. చట్ట ప్రకారం దీనిని పరిగణన లోకి తీసుకోవడం కుదరదని స్పష్టం చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఢిల్లీ ఆర్థిక నేరాల విభాగం ఎఫ్?ఐఆర్ నమోదు చేసిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన, అలాంటప్పుడు

ఈడీ ఛార్జ్‌షీట్ ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటు చర్యే అవుతుందన్నారు. 1938 లో జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన చారిత్రక వార్తాపత్రిక నేషనల్ హెరాల్డ్?లో అవకతవకలు జరిగాయంటూ 2012 లో బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి పిటిషన్?ను దాఖలు చేశారు. ఆ తర్వాత ఈ నేషనల్ హెరాల్డ్ పత్రిక, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) సంస్థలో మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ తేల్చింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కి సంబంధించిన యంగ్ ఇండియన్ ప్రైవేట్ కంపెనీ ఏజెఎల్? సంస్థకు చెందిన రూ.2000 విలువైన స్థలాలను కేవలం రూ.50 లక్షలకే దక్కించుకున్నట్లు అభియోగాలు మోపింది. వైఐఎల్?లో రాహుల్ ?కు 38 శాతం, సోనియాకు 38 శాతం షేర్లు ఉన్నాయి. ఏజేఎల్‌కు చెందిన 99 శాతం షేర్లను యంగ్ ఇండియన్ లిమిటెడ్‌కు బదిలీ చేశారు. ఈ లావాదేవీ మనీలాండరింగ్‌లో భాగమని ఈడీ ప్రధానంగా ఆరోపిస్తోంది. 2021 నుంచి సాగుతున్న ఈడీ దర్యాప్తు:

దీని పై మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ 2021 నుంచి అధికారికంగా దర్యాప్తును ప్రారంభించింది. 2025 ఏప్రిల్ 9 న మనీ లాండరింగ్ నిరోధక చట్టం లోని సెక్షన్లు 3, 4 కింద చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో సోనియా గాంధీని ఏ 1 గా, రాహుల్ గాంధీని ఏ 2 గా ఈడీ చేర్చింది. వారితో పాటు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాలతో పాటు యంగ్ ఇండియన్ అనే ఒక ప్రైవేటు కంపెనీ కుట్రకు, మనీ లాండరింగ్ కు పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది. కాగా మోతీలాల్ వోరా 2020 లో, ఆస్కార్ ఫెర్నాండెజ్ 2021 లో మరణించారు.

# వాళ్లు కట్టిన కాళేశ్వరం వారి పాలనలోనే కూలింది

- **మొదటి పేజి తరువాయి**

కేసీఆర్, హరీశ్‌రావు మాపై నిందలు వేస్తున్నారు" అంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన సచివాలయంలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'కూలిపోయిన ప్రాజెక్టులు కట్టిన భారాస నాయకులు.. సాగునీటి ప్రాజెక్టుల గురించి మాకు చెబుతారా. కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల ద్వారానే రాష్ట్రంలో సాగునీరు అందుతోంది. కాళేశ్వరం కింద ఐదేళ్లలో భారాస వినియోగించిన నీరు 70–80 టీఎంసీలే. కానీ, హరీశ్‌రావు అతి తెలివితో గొప్పగా చేసినట్లు మాట్లాడుతున్నారు. ఘోర తప్పిదాన్ని సమర్థించుకుంటున్నారు. ఆయనను గోబెల్స్ హరీశ్‌రావు అని అనాలి. కమీషన్ల కోసమే ఆ ప్రాజెక్టు కట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే అతి పెద్ద కుంభకోణమని కాగ్ పేర్కొంది. పాలమూరు–రంగారెడ్డి, ఎస్సెల్బీసీ, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా భారాసను అడ్డుకున్నది ఎవరు? పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టుకు ఇప్పటికీ పర్యావరణ అనుమతులు పూర్తిస్థాయిలో రాలేదు. కాలువల కోసం తట్టెడు మట్టి కూడా తీయలేదు. అయినా 90 శాతం పూర్తి చేశామని చెబుతున్నారు. ఒక్క ఎకరానికైనా నీళ్లిచ్చారా? ప్రాజెక్టు చూద్దాం అన్నారు కదా.. ఎక్కడికైనా రావడానికి సిద్ధం. కొవిడ్ వల్ల సొరంగం తవ్వలేక పోయామని కారణాలు చెబుతున్నారు. కాళేశ్వరం మూడో టీఎంసీ టెండర్ ఎలా ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు డీపీఆర్ అనుమతికి కేంద్రానికి రాసిన లేఖలో 90 టీఎంసీలకు అని స్పష్టంగా ఉంది. ఎక్కడా తక్కువ నీటిని అడగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో డిండికి రూ.1,800 కోట్లు మంజూరు చేశాం.

**33 శాతం చాలు అనడానికి వాళ్లెవరు**
కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలే (33 శాతం) చాలని 2020,
జనవరి 9న జరిగిన బోర్డు సమావేశంలో రాసిచ్చారు. అంతేకాదు ఏకంగా పదేళ్లపాటు అంగీకరించారు. అలా ఒప్పుకోవడానికి కేసీఆర్, హరీశ్‌రావు ఎవరు. ఈరోజు మాట్లాడటానికి వారికి హక్కు ఎక్కడ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 71 శాతం కృష్ణా జలాలు కావాలని కేంద్రానికి, ట్రైబ్యునల్‌కు రాశాం ' అని పేర్కొన్నారు.

**కూలిన చెక్‌డ్యాంలపై విజిలెన్స్ విచారణ**
రైతులకు మేలు చేసే చెక్‌డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఉపేక్షించబోమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా గుంపుల, అడవి సోమన్‌పల్లి గ్రామాల్లో చెక్‌డ్యాంలు కూలిపోయిన సంఘటనపై విచారణకు విజిలెన్స్ శాఖను ఆదేశించారు.

## ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము

హైదరాబాదులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది సోమవారంతో ముగిసింది. ఈ సాయంత్రం హైదరాబాద్ పర్యటనను ముగించుకుని ఆమె ఢిల్లీకి తిరుగుపయనమయ్యారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి. శివధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నత స్థాయి సివిల్, రక్షణ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రయాణం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి హకీంపేట ఎయిర్‌బేస్ వరకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి, పలుచోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు.శీతాకాల విడిది కోసం డిసెంబర్ 17న హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి, బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డిసెంబర్ 19న రామోజీ ఫిల్మ్ సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభించారు. 20న బ్రహ్మకుమారీల శాంతి సరోవర్ 21వ వార్షికోత్సవ సభలో ప్రసంగించారు. 21న రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోమ్' విందును ఏర్పాటు చేశారు.

ప్రతి ఏటా రాష్ట్రపతి శీతాకాల విడిది కోసం హైదరాబాద్ రావడం ఆనవాయతీ. ఈ సమయంలో రాష్ట్రపతి నిలయం నుంచే అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారు. 1860లో నిర్మించిన ఈ భవనం, 1948లో హైదరాబాద్ భారత్‌లో విలీనమైన తర్వాత రాష్ట్రపతి విడిది కేంద్రంగా మారింది.

# 29 నుంచి అసెంబ్లీ

- **మొదటి పేజి తరువాయి**

మంత్రులందరితో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. మొదట పంచాయతీ ఎన్నికల్లో ఉత్తమ ఫలితాలు సాధించారంటూ మంత్రులను సీఎం అభినందించారు. పంచాయతీ ఫలితాల గురించి చర్చించిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులు, కృష్ణా గోదావరి బేసిన్లలో పరిస్థితి, తాజాగా పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల గురించి మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడిన అంశాలపై వివరంగా చర్చించినట్లు తెలిసింది. వచ్చే ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని.. ఓటర్ల జాబితాలో సవరణల అనంతరం తుది నిర్ణయం తీసుకోవాలని అనుకున్నట్లు సమాచారం.

**70–80 డివిజన్లతో..**
గ్రేటర్ హైదరాబాద్ విస్తరణ, డివిజన్ల పెంపు, వాటిపై వస్తున్న ఫిర్యాదులపైనా మంత్రులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారని పార్టీ వర్గాలు చెప్పాయి. విస్తరణ పూర్తయిన తరవాత మొత్తం నగరాన్ని మూడు నగరపాలక సంస్థలుగా విభజిస్తే ఎలా ఉంటుందని ఆరాతీసినట్లు తెలిసింది. ప్రస్తుతమున్న జీహెచ్‌ఎంసీ పరిధిని అలాగే ఉంచి, కొత్తగా ఏర్పడిన డివిజన్లతో మరో రెండు నగరపాలక సంస్థలు ఏర్పడవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సైబరాబాద్ పేరుతో వీటిలో ఒకటి ఉండవచ్చని తెలుస్తోంది. కొత్తగా 70–80 డివిజన్లతో ఒక్కో నగరపాలక సంస్థను ఏర్పాటుచేసి.. ఆ తరవాత వందకు పెంచాలనే ప్రతిపాదనలపైనా మాట్లాడినట్లు సమాచారం. నగర విస్తరణపై ఆర్డినెన్స్ జారీచేయాలని సమావేశం నిర్ణయించినట్లు తెలుస్తోంది. నగర విస్తరణతో మౌలిక సదుపాయాలు పెరుగుతాయని, అభివృద్ధి పనులు పుంజుకుంటాయని మంత్రులు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఏయే అసెంబ్లీ నియోజకవర్గాల్లోకి ఎన్ని డివిజన్లు వస్తాయి, నగర విస్తరణ తర్వాత రాజకీయంగా వచ్చే మార్పులపైనా చర్చించారని సమాచారం.

**సర్పంచులతో భారీ సభ**
ఫలితాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలు గెలిచిన స్థానాలు, సర్పంచుల విద్యార్హతలు.. ఇలా అనేక అంశాలు చర్చించినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. గెలిచిన సర్పంచులందరినీ ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన విభజించి మూడు బృందాలుగా శిక్షణ ఇవ్వాలని సీఎం సూచించినట్లు సమాచారం. సర్పంచులతో హైదరాబాద్‌లో సంక్రాంతి నాటికి భారీ సభ ఏర్పాటుచేయాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెప్పాయి. పంచాయతీల వారీగా పోటీచేసిన, గెలిచిన, ఓడిన పార్టీల మద్దతుదారులకు వచ్చిన ఓట్ల వివరాలను మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాల వారీగా తయారు చేసి విశ్లేషించాలనుకొన్నట్లు తెలిసింది.

**గట్టిగా వాదనలు వినిపించాలి**
అసెంబ్లీ సమావేశాల్లో 'నీళ్లు– నిజాలు' అనే అంశంపై నదీ జలాల్లో వాటాసాధనలో భారాస చేసిన పనుల గురించి గట్టిగా వాదనలు వినిపించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల నీటి వాటాలు, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలు, ఏపీ అక్రమ నీటి వినియోగం, అనుమతి లేకుండా ఆ రాష్ట్రం చేపడుతున్న ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను చర్చకు పెట్టనున్నారని సమాచారం. నీటిపారుదల, ప్రాజెక్టుల నిర్మాణం తదితర అంశాలపై గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను అసెంబ్లీలో ఎండగట్టాలని మంత్రుల భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారని తెలుస్తోంది.

## సామాన్యు లను దోచు కోవడానికి మోదీ ప్రభుత్వం ఏ అవకాశాన్నీ వదలడం లేదు ఖర్గే

**మొదటి పేజీ తరువాయి**

రైల్వే ఛార్జీలను పెంచి మోదీ ప్రభుత్వం సామాన్య ప్రజల పై భారం మోపిందని ఖర్గే ఆరోపించారు. రైల్వేలు ప్రస్తుతం నిర్లక్ష్యం, ఉదాసీనత, నకిలీ ప్రచారానికి గుర్తుగా ఉన్నాయి అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రత్యేక రైల్వే బడ్జెట్‌ను రద్దు చేసినప్పటి నుండి రైల్వేలలో జవాబుదారీతనం తగ్గిపోయింది. ప్రస్తుతం దిగజారుతున్న రైల్వే పరిస్థితిని పరిష్కరించడం కంటే కేంద్ర ప్రభుత్వం ప్రచారం పైనే దృష్టి పెట్టిందని ఖర్గే కేంద్రం పై విరుచుకుపడ్డారు. మోదీ ప్రభుత్వం సామాన్య ప్రజలను దోచు కోవడానికి ఏ అవకాశాన్నీ వదలడం లేదు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోయే కొన్నిరోజుల ముందు మరోసారి రైల్వేఛార్జీలను పెంచింది.

# బంగ్లాదేశ్ లో మరో స్టూడెంట్ లీడర్ కాల్చివేత..

**మొదటి పేజీ తరువాయి**

నిరసనలు వెల్లువెత్తాయి. అవి ఇంకా తగ్గకముందే బంగ్లాదేశ్ లో మరో స్టూడెంట్ లీడర్ పై కాల్పులు జరపడం ఆందోళనకరంగా మారింది. నేషనల్ సిటిజెన్ పార్టీ నేత మెతలెబ్ సిగ్దార్ పై ఇవాళ ఉదయం సౌత్ వెస్ట్రర్న్ ఖులానా సిటీలోని అతని ఇంటిముందే గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. కాల్పుల్లో సిగ్దార్ తలలోకి బుల్లెట్ దూసుకెళ్లింది. సిగ్దార్ ఎడమ వైపు తీవ్రంగా గాయమైంది. హుటాహుటిన అతడ్ని ఆస్పత్రికి తరలించారు, రక్తం బాగా పోయింది. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. హాదీ హత్య జరిగిన కొద్ది రోజులకే ఇలాంటి ఘటన జరగడం పై ఆందోళన వ్యక్తం అవుతోంది. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వం లోని అవామీ లీగ్ ప్రభుత్వం కూలిపోవడంలో స్టూడెంట్ లీడర్ హాదీ పాత్ర ముఖ్యమైంది. ఈ నెల 12 న అతడి పై కొందరు దాడి చేశారు. సెంట్రల్ ఢాఖాలోని బిజోయ్ నగర్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అతడి పై మాస్కులు ధరించిన కొందరు వ్యక్తులు కాల్పులు జరిపారు. దీంతో అతడి పరిస్థితి విషమంగా మారింది. దాంతో అతడ్ని మెరుగైన వైద్యం కోసం సింగపూర్ తరలించారు. చికిత్స పొందుతూ అక్కడే మృతి చెందాడు హాదీ. దీంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి.ఈ ఘటనను బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాని ముహమ్మద్ యూనస్ తీవ్రంగా ఖండించారు. దేశానికి ఇది తీరని లోటు అని పేర్కొంటూ ఒకరోజు సంతాప దినం ప్రకటించారు. నిందితుడ్ని ఎట్టిపరిస్థితిల్లోనూ పట్టుకుంటామని పేర్కొన్నారు. ఈ మేరకు ఈ కేసులో ప్రధాన నిందితుడిగా అనుమానిస్తున్న కరీమ్ మసూద్ కు లుక్ అవుట్ నోటీసులు జారీ చేసింది అక్కడి ప్రభుత్వం. ఇలా వరుస అల్లర్లతో బంగ్లాదేశ్ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి. మరోవైపు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికల నేపథ్యంలో ఈ దాడులు ప్రజల్లో ఆందోళనను కలిగిస్తున్నాయి.

# యువత భవిష్యత్‌కు భరోసా కల్పించే విధానాలు మావి

- **మొదటి పేజి తరువాయి**

శ్రీధర్‌బాబు.. భారాస అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. ఫ్యూచర్ సిటీ, పెట్టుబడుల ఒప్పందాలపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సోమవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. "మీ హయాంలో ఏ కంపెనీ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలన్నా.. మీ 'కుటుంబం' అనుమతి తప్పనిసరి. మేము ఆ 'గేట్ పాస్' సంస్కృతికి ఫుల్‌స్టాప్ పెట్టాం. అందుకే ఈరోజు గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు తెలంగాణ 'బై ఛాయిస్' కాదు.. 'బై డెస్టినేషన్'గా మారింది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'లో మేం చేసుకున్న రూ.5.75 లక్షల కోట్ల ఎంవోయూలు అబద్ధమైతే.. జాతీయ, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులు, వ్యాపార దిగ్గజాలు సమిట్‌కు రావడం అబద్ధమా? రెండేళ్లలో రూ.3.4 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన మాపై విమర్శలు చేయడం సరికాదు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా నిలిచేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ'కి శ్రీకారం చుట్టాం. మీరు మాత్రం 'రియల్ ఎస్టేట్' కోసమే అంటూ తప్పుడు ప్రచారం చేయడం తగదు. ఇది సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం. ఇక్కడ పరదాలు లేవు, ప్రగతి మాత్రమే ఉంది. మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. అబద్ధాలు ప్రచారం చేసినా.. తెలంగాణను ప్రపంచ పటంలో నంబర్‌వన్ పారిశ్రామిక రాష్ట్రంగా నిలబెడతాం. రాజీ పడబోం" అని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## దిల్ తూట్ గయా.. ఘర్ వాపసీ ఉండదు...!

- **మొదటి పేజి తరువాయి**

టీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడే తనకు తన ఫ్యామిలీ మధ్య మేజర్ ఘటనలు జరిగాయన్నారు. తాను పార్టీలో ఉన్నప్పుడే తన భర్త ఫోన్ టాపింగ్ చేశారని, తీన్మార్ మల్లన్న తనపై అనుచిత వ్యాఖ్యలు చేసినప్పుడు పార్టీ నుంచి ఏ ఒక్కరూ మాట్లాడకపోవడంతో గుండె పగిలిపోయిందన్నారు. దీంతో మళ్లీ పార్టీలో చేరే చాన్స్ ఏమాత్రం లేదన్నారు. ఎడ్యుకేషన్ లో జోగులాంబ గద్వాల జిల్లా అట్టడుగు స్థానంలో ఉందని దీనిపై ఇక్కడి పాలకులు స్పందించాలన్నారు. ఏమి అభివృద్ధి చేశారని రైజింగ్ తెలంగాణ వేడుకలు జరుపుకుంటు న్నారో ఒకసారి సీఎం రేవంత్ రెడ్డి ఆత్మ పరిశీ లన చేసుకోవాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి జాగృతి వైపు నుంచి పార్టీ పెడతాం..2029లో అసెంబ్లీ ఎన్నికలు వస్తాయని చెప్పారు. పేరు అదే ఉంటదా..? లేదా.? అనేది చెప్పలేమని అన్నారు. ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజల మధ్యే ఉంటామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీయేతనను ఎంపీగా ఓడించిందని చెప్పారు. తాను వద్దంటే ఎమ్మెల్సీ పదవి ఇచ్చార ని అన్నారు. వాస్తవానికి తాను ఎంపీ అడిగానని చెప్పారు.

## భర్తను హత్య చేసి... గుండెపోటుగా చిత్రీకరణ

- **మొదటి పేజి తరువాయి**

అసలు విషయం బయటపడటంతో ఆమెతోపాటు ప్రియుడిని, మరొకర్ని మేడిపల్లి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని బెంగళూరుకు చెందిన వి.జె.అశోక్(45), జె.పూర్ణిమ(36)లకు 2011లో వివాహమైంది. వీరికి కుమారుడు(12) ఉన్నాడు. బోడుప్పల్‌లోని ఈస్ట్ బృందావన్ కాలనీలో నివసిస్తున్నారు. అశోక్ యంనంపేటలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో లాజిస్టిక్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. పూర్ణిమ ఇంటి వద్దే ప్లేస్కూల్ నిర్వహిస్తోంది. గతంలో బోడుప్పల్‌లోనే మరో ప్రాంతంలో నివాసముంటున్న సమయంలో ఏపీలోని ప్రకాశం జిల్లాకు చెందిన నిర్మాణ కూలీ పాలేటి మహేశ్(22)తో పూర్ణిమకు వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో భార్యను అశోక్ మందలించాడు. తమ నివాసాన్ని ఈస్ట్ బృందావన్ కాలనీకి మార్చాడు. అయినా పూర్ణిమ, మహేశ్‌ల వివాహేతర సంబంధం ఆగకపోవడంతో.. భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయి. ఈ క్రమంలో భర్తను కడతేర్చాలని పూర్ణిమ నిర్ణయించుకుని... మహేశ్ సహకారం కోరింది. అతడు యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన తన స్నేహితుడు భుక్యా సాయికుమార్(22) సాయం కోరాడు. ఈ నెల 11న సాయంత్రం అశోక్ కళాశాల నుంచి ఇంటికి రాగా అతడిని మహేశ్, సాయికుమార్ కొట్టి కిందపడేశారు. పూర్ణిమ, సాయి గట్టిగా పట్టుకోగా.. మహేశ్ మూడు చున్నీలను మెడకు బిగించి ఊపిరాడకుండా చేశాడు. చనిపోయాడని నిర్ధారించుకున్న అనంతరం మహేశ్, సాయి వెళ్లిపోయారు.

**కేసును తప్పించుకునేందుకు...**
పోలీసు కేసు నుంచి తప్పించుకోవడానికి పూర్ణిమ నాటకానికి తెరలేపింది. 'నా భర్త సాయంత్రం 6 గంటలకు ఇంటికి రాగానే విశ్రాంతి తీసుకుంటానని పడక గదిలోకి వెళ్లాడు. నేను ప్లేస్కూల్ ముగించుకుని రాత్రి 8 గంటలకు ఇంటికెళ్లా. భోజనానికి పిలవడానికి కుమారుడిని పంపగా బాత్‌రూంలో స్పృహ కోల్పోయి ఉన్నాడని చెప్పాడు. మల్కాజిగిరిలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా.. అశోక్ చనిపోయాడని వైద్యులు చెప్పారు. గుండెపోటుతో మరణించాడు. ఆయన మృతిపై ఎలాంటి అనుమానాలు లేవు' అని పోలీసులకు కట్టుకథ చెప్పింది. బంధువులతోనూ ఇదే చెప్పింది. అయితే మృతుడి ఒంటిపై గాయాలుండటంతో పోలీసులు తొలుత అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

## ధర్మసాగర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా మాచర్ల జ్యోతిఏలియా బాధ్యతల స్వీకారం

- ఎంపీ కడియం కావ్య శుభాకాంక్షలు



**సి కె న్యూస్ సోమవారం 22 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** స్థానిక ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా మాచర్ల జ్యోతి ఏలియా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీ కడియం కావ్య హాజరై నూతన సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా గ్రామస్థాయిలో అమలు చేయడంలో సర్పంచ్ కీలక పాత్ర పోషించాలని ఎంపీ సూచించారు. అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. బాధ్యతలు స్వీకరించిన తదనంతరం మాచర్ల జ్యోతి ఏలియా మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో సమగ్ర గ్రామాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తానని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధిదీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

అలాగే విద్య, ఆరోగ్య రంగాల బలోపేతం, పేదలు ,నిరుపేదల సంక్షేమానికి సంబంధించిన పథకాలను పారదర్శకంగా అమలు చేస్తామని, పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకుని గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ధర్మసాగర్ మండలంలోని గ్రామపంచాయతీల నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారాలు

- ధర్మసాగర్ మండల ఎంపీడీవో అనిల్ కుమార్




**సి కె న్యూస్ డిసెంబర్ 22 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** స్థానిక ధర్మ సార్ మండలం ఆఫీసర్ ఎంపీడీవో అనిల్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ సూచనలతో హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని 19 గ్రామ పంచాయతీలు కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి సంబంధించిన సర్పంచులతో ప్రమాణ స్వీకారం జరిగినది. హనుమకొండ కలెక్టర్ ప్రతి గ్రామపంచాయతీకి ఒక ప్రత్యేకంగా కార్యదర్శిని నియమించి , కార్యదర్శి సమక్షంలో సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు అందరికీ ప్రమాణ స్వీకారం జరిపించారు .ప్రతి గ్రామంలో పంచాయతీరాజ్ యాక్ట్ 2018 సంవత్సరం ప్రకారం గ్రామ పంచాయతీలకు కార్యక్రమాలు జరుగుతాయి. ఈరోజు కూడా అన్ని గ్రామపంచాయతీలలో మొదటి సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల, ధర్మసాగర్ ,ముప్పారం గ్రామాలలో సందర్శించి విజయవంతం చేయడమైనది. ముఖ్యంగా ఎంపీ కడియం కావ్య సర్పంచులను, ఉపసర్పంచులను, వార్డ్ మెంబర్ల గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నా నిధులను ఇస్తానని మాట ఇచ్చినారు. దేశ అభివృద్ధికి పల్లెలు పట్టుకొమ్మలు, మీకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామం అభివృద్ధికి తోడ్పాటు అందివ్వాలని, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీ గ్రామాలకు ఎక్కువ నిధులను అందిస్తారని, ప్రతి గ్రామ నూతన సర్పంచులందరికీ శుభాకాంక్షలు తెలిపినారు.

## వేములకొండ గ్రామ పంచాయతీ సర్పంచి వార్డు నెంబర్లు ప్రమాణ స్వీకారం మహోత్సవం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 22.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామం పంచాయతీ సర్పంచి మరియు వార్డు నెంబర్లు అధికారుల సమక్షంలో సర్పంచిగా ఏర్పుల వెంకటేశం ఉపసర్పంచి రాంబాబు మరియు వార్డు నెంబర్లు అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసినారు సర్పంచి వార్డు నెంబర్లు మీడియాతో మాట్లాడుతూ.

గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని గ్రామ సమస్యలు ఏవైనా ఉంటే మాకు తెలుపవచ్చని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాన్ని కి సేవ చేస్తామని మాట్లాడినారు.

జిల్లా నాయకులు కేసిరెడ్డి నీరజారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు పులిపలుపుల రాములు గౌడ్ గాడిగాల లింగయ్య గ్రామంలోని యువకులు మాజీ సర్పంచులు కలసి సర్పంచిని వార్డు నెంబర్లను శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపినారు.

# ఒకే గొడుగు కిందకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలు

- భూభారతి పోర్టల్ తో అనుసంధానం
- ఒక్క క్లిక్‌తో రైతులకు పూర్తి భూసమాచారం
- ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్ రూపకల్పన
- సి.సి.ఎల్. కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** భూ పరిపాలన వ్యవస్థను మరింత పారదర్శకంగా వేగవంతంగా అందించడానికి రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే ప్లాట్ ఫామ్ మీదకు తీసుకువచ్చి భూభారతి పోర్టల్ తో అనుసంధానం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. వచ్చే జనవరి నెలలో ఆధునీకరించిన ఈ వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

సోమవారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాంపల్లిలోని సి.సి.ఎల్.ఎ. కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వివిధ విభాగాలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ పరిపాలనకు కేంద్రమైన సిసిఎల్ ఎ కార్యాలయం నిర్వహణ సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేట్‌కు ధీటుగా ఆఫీసును ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే నెలలో మరోసారి కార్యాలయాన్ని తనిఖీ చేస్తానని, అప్పటివరకు కొంతమార్పు కనిపించాలని అన్నారు. వరుసగా విభాగాల వారీగా సమీక్షించడం కూడా జరుగుతుందని ఇందుకు సంబంధించి అధికారుల పూర్తి సమాచారంతో సిద్దంగా ఉండాలన్నారు.

దశాబ్దాల క్రితం ప్రభుత్వం వివిధ అవసరాల కోసం ప్రైవేటు వ్యక్తుల నుంచి భూ సేకరణ జరిపిందని, ఇప్పటికీ కొన్ని భూములు ప్రైవేటు వ్యక్తుల పేరు మీదే ఉన్నాయని ఇవన్నీ కూడా రికార్డులలో మార్చాలని, అలాగే అసైన్డ్ , భూధాన్ భూములపై సమీక్షతో పాటు కొన్ని సంవత్సరాల నుంచి ఉద్యోగులపై విజిలెన్స్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఏ విభాగంలో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి, కోర్టు కేసులన్నింటిపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహిస్తానని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగానిర్మించబోయే తహశీల్దార్ కార్యాలయాలు ఒకే మోడల్‌గా ఉండాలని ఇందుకు సంబంధించిన డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు.

ఒక్క క్లిక్‌తో రైతుకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా అదేవిధంగా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్, నాలా ఆర్డర్లు, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, ఫీడ్ బ్యాక్ వంటి పూర్తి సమాచారం లభించేలా సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలతో అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్‌ను పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావాల్సిన సమాచారం లభిస్తుందన్నారు. క్రయ విక్రయదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్ ను రూపొందించే ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు.

రెవెన్యూ వ్యవస్థ ఆధునీకరణ చేసే ప్రతిపనిలో సామాన్యుని కోణం ఉండాలని ఎలాంటి లోపాలకు, తారుమారుకు ఆస్కారం లేకుండా సాఫ్ట్ వేర్‌ను అభివృద్ధి పరచాలని సూచించారు

ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ , స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ.జీ. రాజీవ్ గాంధీ హనుమంతు, సిసిఎల్ఎ ఇన్‌ఛార్జి కార్యదర్శి మంధా మకరంద్ , ఎన్.ఐ.సి. ఎస్.ఐ.ఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.

గ్రామ సర్పంచి సుక్క ముత్యాలు.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 22.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామపంచాయతీ సర్పంచి వార్డు నెంబర్లు నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించినారు.

ముందుగా గ్రామ దేవత కు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామపంచాయతీ దగ్గర అధికారులు పర్యవేక్షణలో సర్పంచిగా సుఖ ముత్యాలు మరియు ఉపసర్పంచి వార్డు నెంబర్లు కలిసి ప్రమాణ స్వీకారం చేసినారు.

మీడియాతో మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎలాంటి అవినీతికి చోటు ఇవ్వకుండా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని గ్రామ సర్పంచి వార్డు నెంబర్లు మాట్లాడినారు.

జిల్లా నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మరియు ఆరూర్ గ్రామ పెద్దలు నూతన సర్పంచిని వార్డు నెంబర్లను శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపినారు.

## ఘనంగా వైశాఖపూర్ 10 వార్డ్ నెంబర్ గా ప్రమాణ స్వీకారం



**పెబ్బేర్ డిసెంబర్ /22 (సి కే న్యూస్)** పెబ్బేరు మున్సిపాలిటీ వైశాఖపూర్ గ్రామానికి చెందిన శశికళ భర్త చెన్నకేశవులు 10 వ వార్డ్ నెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన వీరికి ఎమ్మెల్యే మెగా రెడ్డి సన్మానం చేసి వార్డు సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## నూతన గ్రామ పంచాయతీ సర్పంచ్ లా ను సన్మానించిన

బీఆర్ఎస్ పార్టీ నాయకులు యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరామ్ నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం చేసిన మాచినేనిపేటతండా సర్పంచ్ లకావత్ రెడ్డి, కొమ్ముగూడెం సర్పంచ్ భూక్యా జ్యోతి, బేతాళపత్ సర్పంచ్ గూగులోత్ సునీత, వెంగన్నపాలెం స్వతంత్ర సర్పంచ్ అంగోత్ రామారావు గార్లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబులి

విరితో పాటు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుద్దుకూరి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ మూడు చిట్టిబాబు, దుద్దుకూరి కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ బానోత్ చిన్న, రెడ్డిబోయిన రాము, భూక్యా జోహార్ లాల్, మార్కపురి నరసింహారావు మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన చాపల మడుగు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :** మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా చాపల మడుగు వీరబాబు పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బండి రామారావు, గోగుల గోగుల నరసింహారావు ,ఐతం రమేష్ ,ప్రసాద్ , జర్నలిస్టులు గుడిది పిచ్చయ్య, గంటల తిరుపతా చారి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# సహజ వనరుల సంరక్షణ తోనే సుస్థిర అభివృద్ధి.



ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా.

**పాడేరు డిసెంబర్ 22 సి కె న్యూస్** సహజ నీటి వనరుల సంరక్షణతోనే సుస్థిర అభివృద్ధి అని ఇంచార్జి జాయింట్ కలెక్టర్ ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారిని తిరుమణి శ్రీపూజ పేర్కొన్నారు. జిల్లాలోని కొయ్యూరు మండలం కిచివనిపాలెం గంగవరం కుయ్యురు గ్రామాలలో అమలు జరుగు తున్న డెబ్ల్యూ డీసి పీఎం కెఎస్ వై 2.0 పథకంలో భాగంగా చేపట్టిన వాటర్ షెడ్ పనులను సోమవారం క్షేత్రస్థాయిలో సుడిగాలి పర్యటనలో ఆమె పాల్గొని పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, భూగర్భ జలాల పెంపుదల, సహజ నీటి వనరుల సంరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతోందని తెలిపారు. ?జల సంరక్షణ నిర్మాణాల పనులు పరిశీలన జిల్లాలో నిర్మిస్తున్న పెరకొలేషన్ ట్యాంకులు మినీ పెరకొలేషన్ ట్యాంకులు మరియు ఫామ్ పాండ్స్ పనులను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జల మట్టాన్ని పెంచడంలో ఇవి కీలక పాత్ర పోసిస్తాయని పేర్కొన్నారు. పర్యాటక హబ్ కు, అభివృద్ధికి వాటర్ షెడ్ నిధులను కేవలం నీటి నిల్వకే కాకుండా, ఆ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. దీనివల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. నాణ్యత ప్రమాణాలు నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా, నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రయోజనం, ఫామ్ పాండ్స్ ద్వారా వర్షాభావ పరిస్థితుల్లో కూడా పంటలను కాపాడుకోవచ్చని, స్థానిక రైతులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు పంపిణీ కావలసిన రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ఐటీడీఏ పరిధిలో మరిన్ని పనులు అమలు చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ ప్రాజెక్ట్ అధికారి శంకరరావు, ఏపీడీలు, ఇంజనీరింగ్ సిబ్బంది, మండలం ఎంపీపీ రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, టీఎస్ ఓ గీత, కృష? మోహన్, వాటర్ షెడ్ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

- తాటికాయల ఉపసర్పంచ్ పెసరు శివకృష్ణ

**సీకే న్యూస్ డిసెంబర్ 22** సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్

ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామాన్ని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి , వరంగల్ ఎంపీ కడియం కావ్య సహకారంతో రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని తాటికాయల ఉపసర్పంచ్ పెసరు శివకృష్ణ తెలిపారు.

సోమవారం పదవీ ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, వీధిదీపాలు, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. గ్రామంలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రజల సహకారంతో పనిచేస్తానని తెలిపారు.

గ్రామ పంచాయతీ పాలకవర్గం, వార్డు సభ్యులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శక పాలన అందిస్తామని, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని ఉపసర్పంచ్ శివకృష్ణ పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేయడమే తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్క రవీందర్, మాజీ ఉపసర్పంచ్ బొల్లెపాక అన్నపూర్ణ కుమార్, వార్డు సభ్యులు పెసరు స్వామి, దువ్వల సుమన్,పిట్టల బిట్టు,పెసరు కృష్ణవేణి,బొల్లెపాక అనిత సంపత్, పట్ల యాదమ్మ రాంచందర్, పట్ల రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్ల మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లెపాక నగేష్, పట్ల శ్రీనివాస్, నల్ల రమేష్, పట్ల రాజమౌళి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.

- గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి డిసెంబర్ 22.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని కంచనపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఘనంగా అధికారుల సమక్షంలో గ్రామపంచాయతీ ఆఫీస్ దగ్గర సర్పంచిగా రేసు బుచ్చిరెడ్డి మరియు వార్డు నెంబర్లు కలిసి ప్రమాణస్వీకారం చేసినారు.

మీడియాతో గ్రామ సర్పంచి రేసు బుచ్చిరెడ్డి వార్డు నెంబర్లు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మాట్లాడినారు. జిల్లా నాయకులు జక్కజంగారెడ్డి గ్రామ పెద్దలు కలసి గ్రామ సర్పంచి రేసు బుచ్చిరెడ్డిని గజమాలతో సన్మానించి నారు.

# అభివృద్ధి హే నాలక్ష్యం, సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్

- ఉప సర్పంచ్ గా రఫిక్




**డిసెంబర్ 22 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మేజర్ గ్రామపంచాయతీలో నూతన సర్పంచ్ నైనా, సంద్రగు స్రవంతి అను నేను శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగం పట్ల నిజమైన నమ్మకం చూపుతానని విధేయత కలిగి ఉండి, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహిస్తానని భగవంతుని సాక్షిగా సత్య నిష్ఠతో ప్రమాణం చేయుచున్నాను. అని.చేగుంట సర్పంచ్ గా సంద్రుగు స్రవంతి సతీష్, ప్రమాణం చేశారు, ఉపసర్పంచ్ గా రఫిక్, వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు, ఈ కార్యక్రమంలో, చేగుంట మండల్ ఎంపీడీవో చెన్నారెడ్డి, చేగుంట పట్టణ గ్రామ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వడ్ల నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు, సంద్రు సతీష్, యువ నాయకులు సంద్రగు శ్రీకాంత్, హరిప్రసాద్, రాజు, రామాంజనేయులు, సీనియర్ నాయకులు పూర్ర ఆగం, రాజు, రమేష్ చేగుంట మండల్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు చేగుంట, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# ఉపసర్పంచ్,వార్డు సభ్యులను సన్మానించిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్క రవీందర్

**(సీ కే న్యూస్) డిసెంబర్ 22 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

స్థానిక తాటికాయల గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ పెసరు శివకృష్ణతో పాటు వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్క రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజలిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చేలా పని చేయాలని నాయకులు సూచించారు.

ఈ సందర్భంగా భాస్క రవీందర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన అజెండా అని, పంచాయతీ పాలకవర్గానికి పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఉపసర్పంచ్, వార్డు సభ్యులు సమిష్టిగా పనిచేయాలని కోరారు.సన్మాన కార్యక్రమంలో



ఉపసర్పంచ్ పెసరు శివకృష్ణతో పాటు వార్డు సభ్యులు పెసరు స్వామి, దువ్వల సుమన్,పిట్టల బిట్టు,పెసరు కృష్ణ వేణి,బొల్లెపాక అనిత సంపత్, పట్ల యాదమ్మ రాంచందర్, పట్ల రమేష్ పాల్గొన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్థులు హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటా.

- గ్రామ సర్పంచ్ బొడిగె లింగస్వామి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 22.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు నెంబర్లు నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం అధికారుల సమక్షంలో సర్పంచిగా బొడిగే లింగస్వామి ఉపసర్పంచి మరియు వార్డ్ నెంబర్లు కలసి ప్రమాణస్వీకారం చేసినారు

మీడియాతో గ్రామ సర్పంచి వార్డు నెంబర్లు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటామని గ్రామ అభివృద్ధిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని గ్రామ ప్రజలు ఓట్లు వేసి ఆశీర్వదించి గెలిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

గ్రామ సర్పంచి వార్డు నెంబర్లను గ్రామ పెద్దలు ప్రజలు యూత్ సభ్యులు పాల్గొని శాలువాతో సన్మానం చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపినారు.

# జనసంద్రమైన తల్లాడ....



- అశేష ప్రజానికంతో మేజర్ పంచాయతీ సర్పంచ్ గా ప్రమాణం స్వీకారం చేసిన పెరిక నాగేశ్వరరావు( చిన్నబ్బాయి)::
- అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తా, సర్పంచ్ నాగేశ్వరరావు :::

**తల్లాడ, డిసెంబర్ 22 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్):::** మండల మేజర్ పంచాయతీ తల్లాడ సర్పంచ్ అభ్యర్థిగా పెరిక నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేశారు, ముందుగా తల్లాడ రింగ్ రోడ్డు నందు అశేష జన సమూహం మధ్యన ర్యాలీని చేపట్టారు. జై కేసీఆర్ అంటూ తల్లాడ రింగురోడ్డు మారుమ్రోగింది .



మేజర్ పంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రమాణ మహోత్సవ కార్యక్రమంలో ప్రమాణం చేస్తూ పెరిక నాగేశ్వరరావు అనే నేను గ్రామపంచాయతీ అభివృద్ధి పరచడమే నా లక్ష్యమని మేజర్ పంచాయతీలో ఉన్న పలు సమస్యలపై అన్నివేళలా కదం తొక్కుతానని, ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు, అదేవిధంగా నా విజయానికి సహకరించిన టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డి వీర మోహన్ రెడ్డికి, సిపిఎం మండల నాయకులు గుంటుపల్లి వెంకటయ్యకు మేజర్ పంచాయతీలో ఉన్న ఓటర్లందరకు నా ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ శిరస్సు వంచి నమస్కరించారు.

ఈ కార్యక్రమంలో తల్లాడ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, టిడిపి పార్టీ నాయకులు, సిపిఎం పార్టీ నాయకులు , అనుబంధ సంఘాలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాన్ని సస్యశ్యామలంగా అభివృద్ధి చేస్తాను.

- గ్రామ సర్పంచి సలిగంజి పృధ్వి.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 22.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామ సర్పంచి వార్డు నెంబర్లు అధికారుల సమక్షంలో సర్పంచిగా సలిగంజి పృధ్వి ఉపసర్పంచ్ మరియు వార్డు నెంబర్లు కలసి ప్రమాణస్వీకారం చేసినారు.

గ్రామ సర్పంచ్ వార్డు నెంబర్లు మీడియాతో మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా సస్యశ్యామలంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ద్వారా నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

గ్రామ పెద్దలు యువకులు సర్పంచిని వార్డు నెంబర్లను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు.

# ఈ విజయం గ్రామ ప్రజల విజయం....



గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా, సర్పంచ్ పోట్రు స్వప్న శరత్...

**తల్లాడ, డిసెంబర్ 22 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్) ::** మండల పరిధిలోని మిట్టపల్లి నూతన సర్పంచ్ గా పోట్రు స్వప్న శరత్ అశేష జన సమూహం మధ్యన ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి కావలసిన పలు సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను, తక్షణమే చర్యలు చేపట్టి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలియజేశారు, అదేవిధంగా నాకు ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ ప్రమాణ మహోత్సవ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శరత్ బాబు, గ్రామ ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి ప్రజల క్షేమమే నాలక్ష్యం.

గ్రామ సర్పంచ్ బొడిగె లింగస్వామి.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 22.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు నెంబర్లు నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం అధికారుల సమక్షంలో సర్పంచిగా బొడిగే లింగస్వామి ఉపసర్పంచి మరియు వార్డ్ నెంబర్లు కలసి ప్రమాణస్వీకారం చేసినారు

మీడియాతో గ్రామ సర్పంచి వార్డు నెంబర్లు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటామని గ్రామ అభివృద్ధిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని గ్రామ ప్రజలు ఓట్లు వేసి ఆశీర్వదించి గెలిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

గ్రామ సర్పంచి వార్డు నెంబర్లను గ్రామ పెద్దలు ప్రజలు యూత్ సభ్యులు పాల్గొని శాలువాతో సన్మానం చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపినారు.

# విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండండి జిల్లా కలెక్ట కృషి

**బూర్గంపహాడ్ సి కే న్యూస్** కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన కలెక్టర్ జితేష్ వి పాటిల్. ఎస్ప రోహిత్ రాజ్.

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మాక్ డ్రిల్ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ విపత్తుల పై అవగాహన కల్పించే విధంగా ముందు జాగ్రత్తల పై ప్రసంగించారు. ఎన్ సి సి విద్యార్థులతో విపత్తుల పై జాగ్రత్తల గురించి మీరు ఏ విధముగా స్పందిస్తారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జాయింట్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, విక్రాంత్ కుమార్ తో పాటు పాల్వంచ సర్కిల్ సతీష్ కుమార్,మండల తహసిల్దార్ ప్రసాద్, స్థానిక ఎస్ఐ మేడ ప్రసాద్ , ట్రైనీ ఎస్ఐ దేవ్ సింగ్ తో పాటు ఫైర్ సిబ్బంది బృందాలు ఐటిఐ చట్టం సిబ్బంది అదేవిధంగా

జిల్లా, మండల స్థాయి అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.



## కేశంపేట్ మండల్ పాపిరెడ్డిగూడ గ్రామ నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారోత్సవం

**కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



**సి కే న్యూస్ షాద్ నగర్:డిసెంబర్ 22 :** కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామ సర్పంచ్ గా శశిరేఖ యాదయ్య, డిప్యూటీ సర్పంచ్ తాండ్ర జ్యోతి మరియు వార్డ్ నెంబర్ అందరు ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన వలందరికీ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. మన జాతిపిత మహాత్మా గాంధీ గారు కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరిస్తూ మన గ్రామాలలో త్రికరణశుద్ధితో పాలనను కొనసాగిస్తూ ముందుకు సాగాలని విన్నవించారు.

# సర్పంచ్‘ అనే నేను..

## మండలంలో వ్యాప్తంగా ఘనంగా జరిగిన సర్పంచ్ ల ప్రమాణ స్వీకార మహోత్సవాలు.....

**తల్లాడ,డిసెంబర్ 22( సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):** తల్లాడ, మేజర్ పంచాయితీ, ( పెరిక నాగేశ్వరరావు). మల్లవరం, ( కటికి కిరణ్ ). అన్నారుగూడెం, ( గొడ్ల ప్రభాకర్ ). గోపాలపేట,( తాళ్ల సుధారాణి). బాలపేట, ( ఓ సూరి ధనలక్ష్మి ). గొల్లగూడెం, ( కోదూరు ఉమాదేవి ). రెడ్డిగూడెం, ( మోదుగు తిరుమల్ రావు ). పాత పినపాక, ( గుర్రం శ్రీను). కేశవాపురం, ( వనిగండ్ల మాధవరావు ). కుర్నవల్లి, ( ఎక్కిరాల శేషమ్మ ). కలకూడిమ, ( తాత శాంత కుమారి ). బస్వాపురం, ( పాశం హైమావతి). ముద్దునూరు, ( కేసర రామ్మోహన్ రెడ్డి ). రామానుజవరం, ( వెంకటకృష్ణ వేణి ). లక్ష్మీపురం, ( ఇనుపనూరి అచ్చమ్మ). పాత మిట్టపల్లి, ( పోట్రో స్వప్న ). నూతనకల్, ( తలపుట శ్రీదేవి ). మన్సూర్ తండా, ( భుక్య సౌందర్య ), రంగ బంజర, ( దేవరపల్లి శ్రీనివాసరావు ). వెంగన్నపేట, ( బోడ మౌనిక ). రామచంద్రపురం, ( తోట రామారావు ). కొత్త వెంకటగిరి, ( దీవెల వెంకటేశ్వరరావు). బిల్లిపాడు, ( ఎన్నిక కృష్ణవేణి). మంగాపురం, ( దుగ్గిదేవర నాగ నరసింహారావు ).

## గ్రామ అభివృదే మా లక్ష్యం ::శీలం కోటారెడ్డి

**కొలువుదీరిన నూతన పాలకవర్గం**





**తల్లాడ డిసెంబర్ 22 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రామానుజవరం గ్రామంలో నూతనంగా కొలువుదీరిన పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి జినుగు లావణ్యచే సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులచే ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కిన్నెర వెంకట కృష్ణవేణి మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల లో అవకాశం కల్పించిన రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి, శివపార్వతీ దంపతులు మరియు గ్రామ ఓటర్ దేవుళ్ళకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు..అలాగే మాజీ సర్పంచ్ శీలం కోట రెడ్డి మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాల కాలంలో నూతన పాలకవర్గ సహకారంతో ఒక ప్రణాళిక ప్రకారం గ్రామ అభివృదే ధ్యేయంగా ముందుకు సాగుతామని రాష్ట్రంలోనే గ్రామాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతామని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శీలం కోటారెడ్డి,శీలం శివపార్వతి,జంగం దావీదు ,మాజీ ఉపసర్పంచ్ యన్నం శ్రీనివాస రెడ్డి, నూతన పాలకవర్గ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు..

## వెంకన్నపేట గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన బోడ మౌనిక...

**గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటా...**



**తల్లాడ, డిసెంబర్ 22 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్)::** మండల పరిధిలోని వెంకన్నపేట గ్రామ సర్పంచ్ గా బోడ మౌనిక ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ నాకు ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ, గ్రామ ప్రజలు ఇచ్చిన తీర్పు నా జీవితాంతం రుణపడి ఉంటాను అని గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ కావచ్చు, ఇందిరమ్మ ఇల్లుల,ప్రతి సమస్యపై ప్రతి ఒక్కరికి అందువలన అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి పాటుపడుతానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ప్రమాణ మహోత్సవ కార్యక్రమంలో గ్రామ నాయకులు బుద్ధి సాగర్, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోడూరు ఉమాదేవి వీర కృష్ణ అనే నేను...



**నా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు....**

**నరపోగు వెంకట్ కి, కేశవరెడ్డి కి వెంకటేశ్వరరావు కి, ఇశ్నేపల్లి అశోక్ కి,అభిరామ్ కి, ప్రత్యేక ధన్యవాదాలు,మీ సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీర కృష్ణ...**





**తల్లాడ,డిసెంబర్ 22 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్)::**
మూడో విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా గొల్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచిగా కోడూరు ఉమాదేవి వీర కృష్ణ పెద్ద ఎత్తున విజయం పొందిన విషయం తెలిసినదే, దీనిలోని భాగంగా గ్రామ అశేష జన సంద్రోహం మధ్యన కోడూరు ఉమాదేవి వీర కృష్ణ అను నేను అంటూ ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా డీజే పాటలతో, కుంకాలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

ఈ ప్రమాణ స్వీకారానికి గాను గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్నది, ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా నారపోగు వెంకట్, దుండేటి కేశవరెడ్డి, కాపా వెంకటేశ్వరరావు, నూతన సర్పంచ్ కు పూలమాలలతో, శాల్వాలతో ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

**గ్రామ ప్రజలకు నా ప్రత్యేక కృతజ్ఞతలు, మీ సర్పంచ్...**

ఈ సందర్భంగా కోడూరు ఉమాదేవి వీరకృష్ణ మాట్లాడుతూ నిజంగా నాకు ఇంతటి గొప్ప అవకాశానిచ్చిన గొల్లగూడెం కిష్టాపురం గ్రామపంచాయతీ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికై తోడ్పడతానని గ్రామాన్ని అన్నివేళలా ముందు ఉంచుతానని, గ్రామంలో ఏ సమస్య వచ్చినా అహర్నిశలు కృషి చేస్తానని, మీ ఇంటి ఆడబిడ్డగా నన్ను ఆదరిస్తారని ఇంత గొప్ప విజయంలో భాగ్యస్వాములైన మాజీ సర్పంచ్ నారపోగు వెంకట్ కి, దుండేటి కేశవరెడ్డికి, కాపా వెంకటేశ్వరరావుకి, ఇస్నేపల్లి అశోక్ కి ఇలా సాగరపు అభిరామ్ కి, గ్రామ యువకులకు అన్నివేళలా నా వెంట ఉంటూ విజయానికి దోహదపడిన పంచాయితీ గ్రామా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పెద్దలు, యువతీ యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నారుగూడెం సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన గొడ్ల ప్రభాకర్ ...

**తల్లాడ డిసెంబర్ 22, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ....**
అన్నారుగూడెం గ్రామ పంచాయతీ ఎలక్షన్ లో ఘన విజయం సాధించి సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ , ఉప సర్పంచ్ మరియు గ్రామ పాలకవర్గం నేడు పదవి బాధ్యతలు చేపట్టారు కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై అహర్నిశలు కష్టపడి గ్రామాభివృద్ధికి పాటుపడతామని మాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని ఒక ఉన్నతమైన బాధ్యతగా భావించి పని చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ మాట్లాడుతూ నాకిచ్చిన ఈ బాధ్యతను ఒక గురుతర బాధ్యతగా భావించి ప్రజాసేవకు నిరంతరం శ్రమిస్తానని గ్రామ అభివృద్ధికి బాటలు వేసి అన్ని రంగాలలో ముందు ఉంచడానికి కృత నిశ్చయంతో పనిచేస్తానని నేను నాయకుడిగా కాకుండా మీసేవకుడుగా పనిచేస్తానని,ప్రజాసేవకు నేనొక ఆయుధంగా ఉంటానని ఈ ఆయుధాన్ని ప్రజాసేవకు మరియు గ్రామ అభివృద్ధికి ఎవరైనా వాడుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.పార్టీలకతీతంగా ప్రజా సేవలో ప్రయాణం కొనసాగిస్తానని అవకాశాన్ని ఆశయంగా మార్చుకొన్ని పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. సమాజసేవే మా నినాదం.అదే మా నాయకుడు మాకు నేర్పిన విధానం.. అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,ప్రస్తుత గ్రామ ఉపసర్పంచ్ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు (కె.వి), బాలపేట మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు,నూతన పంచాయతీ పాలకవర్గం,గ్రామ సీనియర్ నాయకులు బొమ్మగాని నాదం,యువ నాయకులు గోవిందు శ్రీనివాసరావు (ట్రాక్టర్),టిడిపి నాయకులు దుగ్గినేని వెంకటయ్య, నాయకులు పొన్నం కృష్ణయ్య,బిజెపి నాయకులు ఆపతి వెంకట రామారావు,దొడ్డ చిన్న శ్రీనివాసరావు,మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, మహాకూటమి నాయకులు, పంచాయతీ సెక్రెటరీ, మల్టీపర్పస్ వర్కర్స్ తదితరులు ఉన్నారు

## పార్టీకి ద్రోహం చేస్తే సహించేది లేదు

**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్**



**తల్లాడ డిసెంబర్ 22 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పదవులు అనుభవిస్తూ, పార్టీ ప్రయోజనాలకు విఘాతం కలిగించే వారిపై సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉచిత వైద్య ప్రదాత, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సత్తుపల్లిలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అండతో గుర్తింపు తెచ్చుకుని, ఇప్పుడు పార్టీకి ద్రోహం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పార్టీ పట్ల విధేయత లేకుండా క్రమశిక్షణ ఉల్లంఘించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా ఎవరిస్తే ఎంతటి వారైనా కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయాలు చేసుకోవాలంటే పార్టీ నుంచి వెళ్ళిపోయి మీకు నచ్చిన పార్టీలో ఉండి రాజకీయాలు చేసుకోవాలని ఒకే పార్టీలో ఉండి పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల పట్ల నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు.

## ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫీక్ ను సన్మానించిన, సర్పంచ్ స్రవంతి సతీష్

**డిసెంబర్ 22, (సి కే న్యూస్) చేగుంట**
చేగుంట మండల్ గ్రామ పంచాయతీ లో సంబురంగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ లు ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫిక్ ను శాలువాతో సన్మానం చేశారు, ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రఫిక్ మాట్లాడుతూ
తనపై నమ్మకం ఉంచి గెలిపించిన వార్డ్ ప్రజల రుణం తీర్చుకుంటానని వార్డ్ గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.




ఈ సందర్భంగా పాలకవర్గాన్ని గ్రామ పెద్దలు యువకులు, పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు.
ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రఫిక్ సర్పంచ్ మాట్లాడుతూ.గ్రామ ఉపసర్పంచ్ గా చేయడం ఆనందంగా ఉందని గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని
గెలుపొందిన వెంటనే రోడ్డు పక్క కాలనీలో నీటి సమస్యను సొంత నిధులతో తీర్చాలని పాలకవర్గంతో గ్రామ పెద్దల సహాయ సహకారాలతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ గ్రామాభివృద్ధికి కృషి చేస్తా అంబటి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :** డిప్యూటీ సీఎం గౌరవనీయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క సహకారంతో నాగులవంచ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు.
సోమవారం నాగులవంచ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి అఖండ మెజారిటీతో సర్పంచ్‌గా నారగాని రాంబాయిని గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి చిరంజీవి సర్పంచ్ నారగాని రాంబాయి, ఉప సర్పంచ్ అంబటి శరత్‌తో పాటు 11 మంది వార్డు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన సర్పంచ్ నారగాని రాంబాయి శ్రీనివాసరావు దంపతులు ఉప సర్పంచ్ అంబటి శరత్ మరియు పాలకవర్గ సభ్యులు గువ్వల వీరయ్య, కంభం సునీత, చెట్టిపోగు నరేష్, బైరు రేణుక, గంధం ఇందిర, అనగాని జానకమ్మ, కాసాని బాలకుమార్, అన్నేపోగు రవి, మాగం వెంకటేశ్వరరావు, గురిజాల జయకుమార్, షేక్ ఖాసీం బీ లను గ్రామస్తులు, ప్రముఖులు శాలువలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు కంభం వీరభద్రం, ఆలస్యం నాగమణి, నాయకులు మడుపల్లి భాస్కర్, ఆలస్యం బసవయ్య, వెచ్చ మంగపతిరావు, ముత్తినేని వెంకటేశ్వరాలు, కొమ్మినేని వెంకటేశ్వరాలు, సిలివేరు సైదులు,బొర్రా ప్రసాద్, సామినేని అప్పారావు, వంకాయలపాటి సత్యనారాయణ, యరదేశి వినోదా, ఇమ్మడి కాశయ్య, వంకాయలపాటి లచ్చయ్య, ఆలస్యం రవి, గుడిపూడి మాధవరావు, ఏటుకూరి రవి, పసుపులేటి శ్రీనివాసరావు, తేలుకుంట్ల శ్రీనివాసరావు, డాక్టర్ నారగాని రాంప్రసాద్, గుడిపూడి తాజుద్దీన్ బాబా, ప్రభుత్వ అధికారులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు వారాలు శ్రమించి గొంతు కోసుకున్న వ్యక్తికి పునర్జన్మ ఇచ్చిన భద్రాద్రి టీవీవీపీ వైద్యులు..

- వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ , ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.
- ఇటువంటి ఆపరేషన్ చేయాలంటే గట్స్ ఉండాలన్న ఎంఎల్ ఏ తెల్లం వెంకటరావు
- చెమర్చిన కళ్ళతో డా రవి బాబు, ఇతర వైద్యులకు కృతజ్ఞతలు తెలిపిన రోగి, రోగి భార్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), డిసెంబర్ 22,** రెండు వారాల క్రితం కొత్తగూడెం లో బస్టాండ్ దగ్గర నూడిల్స్ బండి నడిపే పశ్చిమ బెంగాల్ వ్యక్తి బిశాల్ తమంగ్ వ్యక్తిగత కారణాల దృష్ట్యా గొంతుకోసుకోని ఆత్మహత్య యత్నం చేయగా , లోతుగా గొంతు తెగడం తో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు .మార్గ మధ్యలో కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న డాక్టర్ రవి బాబు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేశారు.ఆశలు వదులుకున్న తరుణం లో స్వతహాగా గొంతు స్పెషలిస్ట్ అయిన డా రవి బాబు , పాల్వంచ ఆసుపత్రి సిబ్బంది తో కలిసి రెండు గంటలు శ్రమించి పాల్వంచ ఆసుపత్రి లో ఆపరేషన్ చేసి అబ్జర్వేషన్ కోసం భద్రాచలం ఐసీయూ కి తరలించారు. రెండు వారాలు పాటు కంటికి రెప్పలా కాపాడుకుంటూ చికిత్స అందించినా భద్రాచలం ఐసీయూ సిబ్బంది నేడు డిశ్చార్జ్ చేశారు.

ఈ సందర్భంగా భద్రాచలం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ , భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని రోగి పరిస్థితి పై మాట్లాడారు. ముందుగా కలెక్టర్ మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరగ వలసిన ఆపరేషన్ ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సాహసోపేతంగా గోల్డెన్ హౌర్ లో ఆపరేషన్ చేసి ప్రాణాలు నిలిపిన డాక్టర్ రవి బాబు, పాల్వంచ ఆసుపత్రి బృందాన్ని అభినందించారు. అలాగే ఎంతో ఓపికతో ఇరవై నాలుగు గంటలు రోగికి చికిత్స చేస్తూ కోలుకోవడం లో విశేష కృషి చేసిన భద్రాచలం ఐసీయూ సేవల్ని ఆయన ప్రశంసించారు.ఈ సంఘటన జిల్లాలో బలోపేతమైన ప్రభుత్వ ఆసుపత్రి సేవలకు నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు.రోగికి పునర్జన్మ ఇచ్చిన వైద్యులు దేవుళ్లతో సమానమని, రోగికి పుష్పగుచ్ఛం ఇచ్చి రాముడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు జీవించాలని ఆయన ఆకాంక్షించారు.భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రోత్సాహం తో ప్రభుత్వ వైద్యులు అద్భుతాలు సృష్టిస్తున్నారని, అందుకు నిదర్శనమే రోగి బిషాల్ తమంగ్ కి జరిగిన ఆపరేషన్ అని తెలిపారు. వైద్యులకు మనోధైర్యం ఇస్తే ఏజెన్సీ లో అయినా గొప్ప గొప్ప ఆవిష్కరణ జరుగుతాయని తెలిపారు. ధైర్యం చేసి సాహసోపేతమైన ఆపరేషన్ చేసిన డాక్టర్ రవి బాబు మరియు ఇతర వైద్యులకు వైద్య సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రి సిబ్బంది విశేషంగా కృషి చేసి కొన ఊపిరితో ఉన్న వ్యక్తికి ప్రాణం పోయడం పట్ల జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి . ఏజెన్సీ జిల్లాలో సూపర్ స్పెషాలిటీ సేవలు అందించిన డాక్టర్ రవి బాబు, డా రామ్ ప్రసాద్, డా సోమరాజు దొర,డా ప్రసాద్, డా రామ కృష్ణ , డా మల్లేష్ , డా నిఖిత , డా కౌండిన్య, డా తేజస్వి ఇతర వైద్య సిబ్బంది ని జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్, ,భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్ రావు,పలువురు జిల్లా ప్రముఖులు, ప్రజలు అభినందనలు తెలిపారు.క్లిష్ట సమయం లో ముందుకొచ్చి ఆపరేషన్ చేసి తన ప్రాణాలు కాపాడి తనకి పునర్జన్మ ఇచ్చిన డాక్టర్ రవి బాబు, ఇతర ప్రభుత్వ వైద్యులు,వైద్య సిబ్బంది కి రోగి తమంగ్ శాలువా కప్పి సత్కరించారు. తమంగ్ భార్య చెమర్చిన కళ్ళతో వైద్యులకి కృతజ్ఞతలు తెలిపారు.

# కిలారు మనోహర్ ని సన్మానించిన డిసిసి అధ్యక్షులు నూతి...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కేంద్రంలో ని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ.సోమవారం సాయంత్రం చింతకాని లోని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు నివాసంలో డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ మరియు మాజీ డీసీసీ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో మనోహర్ బాబు ని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎన్నికల సరళి గురించి అడిగి తెలుసుకున్నారు.మనోహర్ బాబు పాలక వర్గ సభ్యులను పరిచయం చేసుకొని వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు,కిలారు జగన్మోహనరావు,గాంధీనగర్ సర్పంచ్ వర్సు వీరభద్రం,కూరపాటి రాము వార్డు సభ్యులు వేముల కొండలరావు,కిలారు బాబూరావు,కోల ఉమారాణి,రహమతుల్లా, లక్ష్మణ్,షంషుద్దీన్,టీడీపీ జానిమియా,నాగరాజు,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# చిన్నమండవలో కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం చిన్నమండవ గ్రామం నూతన సర్పంచ్ గా పర్చ రామచంద్రరావు ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు.. పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ పర్వీన్ సర్పంచ్ పర్చ రామచంద్రరావు ఉప సర్పంచ్ తంగిరాల మాధవి మరియు పాలక మండలి సభ్యులు చే ప్రమాణ స్వీకారం చేయించారు.. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉంటాయి అని తర్వాత గ్రామంలో సమస్యలు పరిష్కారం కోసం ప్రజలందరు కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం అన్ని విధాలా తన సహకారం ఉంటుందని గ్రామ అభివృద్ధి మాత్రమే లక్ష్యంగా పనిచేస్తానని అని మరే ఇతర అవసరాలు దానికి అవసరం లేదని అన్నారు.. గ్రామంలో ఏ సమస్య ఉన్న వార్డు సభ్యుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు , ప్రతివారం ప్రతి ఒక్క వార్డులో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటానని అన్నారు... ప్రతి వార్డులో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు . ప్రజలకి జవాబుదారిగా ఉంటామని అన్నారు... మిగిలిన దళిత బంధు పూర్తి అయ్యేలా చూస్తానని గ్రామంలో ప్రతి పేదవాడికి ఇల్లు వచ్చేలా చూస్తానని అన్నారు ... అనంతరం గెలిచిన అభ్యర్థులను పూలమాలు శాలువలతో సత్కరించి సంబరాలు చేసుకున్నారు.... ఈ కార్యక్రమంలో శ్రీమతి తంగిరాల మాధవి (ఉప సర్పంచ్), శ్యామకూరి రామారావు, గుండ్ల బేబీ రాణి, సోంపోగు రమణమ్మ, గుండ్ల అనిల్ కుమార్, గుండ్ల కళ్యాణి, గుండ్ల భద్రమ్మ, కాసిమాల కిరణ్, కాసిమాల సరిత, పర్చగాని వెంకటరాములు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# నూతన సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం మహోత్సవాల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసరావు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం నరసింహాపురం గ్రామంలో నూతనంగా ఎంపికైన సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నన్నక శ్రీనివాస్ రావు పాల్గొనడం జరిగినది అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నూతనంగా ఎంపికైన సర్పంచ్ లోయ ఉపేందర్ గారి చేతులు మీదుగా చెక్కులు పంపిణీ చేయడం జరిగినది. పోలూరి తిరుపతమ్మ 50 వేల రూపాయలు.మరియు పుట్ట వెంకట్ రావమ్మ 25 వేల రూపాయలు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ లోయ ఉపేందర్ గారు. మరియు వార్డ్ మెంబర్స్.మాజీ వార్డ్ మెంబర్స్. గ్రామ పెద్దలు మరియు గ్రామ సెక్రెటరీ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధే శ్వాసగా పనిచేయండి




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.:** అభివృద్దే శ్వాసగా పనిచేస్తే .. ప్రజలే తరతరాలు ఆదరిస్తారని సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం చింతకాని మండలం బస్వాపురం గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారాణికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత గ్రామ వత్యేకాధికారిణి మానస నూతన పాలకవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాసాల మోహన్ రావు అధ్యక్షతన జరిగిన అభినందన సభలో పువ్వాడ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయం నుంచి బస్వాపురం సిపిఐ కంచుకోట అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషిచేశానని దాంతో ఈ ప్రాంత ప్రజలు ఇప్పటికీ తనను ఆదరిస్తారన్నారు. అభివృద్ధి చేస్తే ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని బస్వాపురం గత ఇరవై ఏళ్లుగా సిపిఐ గెలుస్తోందని తిరిగి మరలా ఐదవసారీ సిపిఐ గెలవడం అభినందనీయమన్నారు. రాజకీయలకతీతంగా అభివృద్ధి చేసి ప్రజలతో మమేకం అవ్వాలని నూతన పాలకమండలికి సూచించారు. కేక్ కట్ చేసి నూతన పాలకమండలికి తినిపించారు. అనంతరం గ్రామస్థులు పువ్వాడను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కూచిపుడి రవి, పావులూరి మల్లిఖార్జునరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్ రావు, మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, నూతన సర్పంచ్ ఆవుల నర్సింహారావు, మాజీ ఎంపీపీ కన్నెబోయిన విజయమ్మ, మాజీ సర్పంచ్లు రాసాల సాంబలక్ష్మి, బొడ్డు నుగుణమ్మ కొండలరావు, ఉపసర్పంచ్ చంద్రకాని నర్సింహారావు, వార్డు సభ్యులు, సిపిఐ శాఖ కార్యదర్శి బద్దల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన ఎర్ర సోమిరెడ్డి



**సీకే న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ , అజీజ్** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ( ఎం ). మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఎర్ర సోమిరెడ్డి వారితో పాటుగా ఉపసర్పంచ్ బిక్షపతి మరియు వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సమస్య పరిష్కారం చేస్తాం ,అలాగే గ్రామంలో ఉన్న సమస్యలు బీటీ రోడ్లు, దేవాలయాలు,సిసి రోడ్లు,డ్రైనేజ్, రేషన్ కార్డులు, పింఛన్లు, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క పథకాన్ని ప్రజలకు అందే విధంగా చూస్తానని గ్రామం అభివృద్ధి దెయ్యంగా అందరం కలిసి గట్టుగా పనిచేసి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి గ్రామాన్ని ఒక సిటీ మోడల్గా తయారు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీ, మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువత మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగనాధపురం గ్రామంలో నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార ఉత్సవం విజయోత్సము



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**జగన్నాధపురం గ్రామంలో నూతనలిసర్పంచిగా తాళ్లూరి స్వప్న అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి వార్డ్ నెంబర్లు గా. తోటకూరి హరీష్. చిర్ర మల్లిక. కొత్తపెల్లి నరసమ్మ. గమ్మిడి శ్రీను. తన్నీరు రమాదేవి. చిర్ర కృష్ణ. కాశీ మాల శ్రావణ్. బాధ్యతలు స్వీకరించటంలి జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గ్రామాన్ని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చొరవతో గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పాలక వర్గం పనిచేస్తామని ప్రజల ఆశీస్సులతో విజయవంతమైన పాలన అందిస్తామని కోరుకుంటున్నా ము. ఈ కార్యక్రమానికి మండల అధికారులు గ్రామా అధికారులు మండల నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

# శ్రీ చైతన్య స్కూల్1 బ్రాంచ్‌లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,ఎన్టీఆర్ సర్కిల్** ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత క్విజ్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే గణిత సమస్యలకు సంబంధించిన వినూత్న చార్ట్‌లు, చిన్న గణిత ప్రాజెక్ట్‌లను ప్రదర్శించారు.విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ చిత్రాలతో పాటు వివిధ గణిత సూత్రాలను రంగవల్లుల రూపంలో చిత్రీకరించగా, అవి అందరి దృష్టిని ఆకర్షించాయి.మనిషి జీవితానికి గణిత శాస్త్రానికి విడదీయరాని సంబంధం ఉందని ఆయన ప్రపంచ స్థాయి గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ సేవలను స్మరించుకుంటూ, గణితాన్ని మానవాళికి మరింత ఉపయోగకరంగా మార్చే దిశగా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. గణితంపై పట్టు సాధిస్తే మిగతా అన్ని సబ్జెక్టుల్లోనూ విద్యార్థులు మెరుగైన ప్రతిభ చూపగలరని వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీజీఎం చేతన్ మాధుర్, ప్రిన్సిపాల్ నివేదిత, వైస్ ప్రిన్సిపాల్ యాచమనేని శశాంక్ మరియు ఇతర అధ్యాపకులు హాజరై వేడుకను మరింత శోభాయమానంగా నిలిపారు.

# ఫౌండేషన్ లిటరరీ సర్వేకి పిల్లలను సన్నద్ధం చేయాలి...



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,(వెంకటేష్),డిసెంబర్ 22,**
టేకులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు సోమవారం మూడు కాంప్లెక్స్ లు టేకులపల్లి , బోడు మరియు కుంటల కాంప్లెక్స్ లో జిల్లా ఏ ఎం ఓ మానిటరింగ్ ఆఫీసర్ పాల్గొని మాట్లడుతూ.భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖ వారు ఫిబ్రవరిలో నిర్వహించబోయే ఫౌండేషనల్ లిటరసీ సర్వే కొరకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజ శేఖర్ తెలిపారు. టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి మరియు టేకులపల్లి లో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరైన ఆయన ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడుతూ జూలైలో జరిగిన బేస్ లైన్ పరీక్ష మరియు నవంబర్లో జరిగిన మిడ్లైన్ పరీక్షల ఫలితాల ఆధారంగా కనీస సామర్థ్యాలు లేని పిల్లలను గుర్తించి వారిలో సామర్థ్యాల పెంపుదలే లక్ష్యంగా బోధనా అభ్యసన వ్యూహాలను ఏర్పరచుకోవాలని, తదనుగుణంగా వనరులను వినియోగించుకొని బోధనా అభ్యసన ప్రక్రియలను నిర్వహించాలని సూచించారు. అంతకుముందు విద్యార్థుల సామర్థ్యాలను మిడ్లైన్ పరీక్ష ఆధారంగా పాఠశాల వారీగా విశ్లేషించి, స్లో లెర్నర్స్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలో పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు , కాంప్లెక్స్ సెక్రటరి బాణోత్ లక్ష్మా ఉపాధ్యాయులు మంగీలాల్, నరేష్ , దేవదాసు, శ్రీనివాసరావు మరియు రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాగులవంచ గ్రామ సర్పంచ్. నారగాని రాంబాయి కి సన్మాన కార్యక్రమం...



**. సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నాగులవంచ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన నరగాని రాంబాయి..... శ్రీను.. ఉప సర్పంచ్ అంబటి శరత్... పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్. అంబటి వెంకటేశ్వర్లు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్. నాగులవంచ గ్రామ సర్పంచ్. నారగాని రాంబాయి సన్మాన కార్యక్రమం.... నాగులవంచ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన నరగాని రాంబాయి..... శ్రీను.. ఉప సర్పంచ్ అంబటి శరత్... పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్. అంబటి వెంకటేశ్వర్లు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్. నాగులవంచ.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం. మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి. ఆలస్యం బసవయ్య. పాల్గొన్నారు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం. మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి. ఆలస్యం బసవయ్య. పాల్గొన్నారు

## నూతన సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన.తండ మంజుల నరసింహ గౌడ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు( ఎం ) మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన తండ మంజుల నరసింహ గౌడ్ వారితో పాటుగా ఉపసర్పంచ్ మరియు వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తండ మంజుల మాట్లాడుతూ గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సమస్యలు సిసి రోడ్లు గాని పింఛన్లు,ఇందిరమ్మ ఇల్లు, దేవాలయాలు అండర్ డ్రైనేజీలు రేషన్ కార్డులు, గ్యాస్ సిలిండర్ లేని వారికి కొత్త గ్యాస్ సిలిండర్ ఇప్పిస్తాము ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రతి గడపకు అందే విధంగా చేస్తానని, గ్రామంలో ఉన్న యువకులను క్రీడాలలో ముందుకు తీసుకువెళ్తానని గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి సిపిఐ బీజేపీ నాయకులు స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ సెక్రెటరీ వార్డ్ మెంబర్స్ కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రజలు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతంపేట గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన ఆళ్ల మణి కి శుభాకాంక్షలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం సీతంపేట గ్రామంలో
మీ హయాంలో మన గ్రామం అన్ని విధాలా అభిరుద్ధి చెందాలని, ఆ గజగిరి లక్ష్మి నరసింహ స్వామి ఆశీషులు ఎల్లప్పుడు మీ మీద ఉండాలని కోరుకుంటూ.. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు
గ్రామ కాంగ్రెస్ పార్టీ
-సీతంపేట

## నూతన సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన ఎరుకల యతీశ్వర్ గౌడ్



**సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు( ఎం ) మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఎరుకల యతీశ్వర్ గౌడ్ వారితో పాటుగా ఉపసర్పంచ్ మరియు వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యతీశ్వర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సమస్యలు సిసి రోడ్లు గాని పింఛన్లు,ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందే విధంగా చేస్తానని, గ్రామంలో ఉన్న యువకులను క్రీడాలలో ముందుకు తీసుకువెళ్తానని గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ సెక్రెటరీ వార్డ్ మెంబర్స్ బంటు సౌజన్య తుమ్మలగూడెం మానస కూరల మహేష్ మోషం శ్రీనివాస్ తుమ్మలగూడెం మచ్చ గిరి కూరపాటి అరుణ మరిపల్లి సతీష్ గ్రామ ప్రజలు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం....

**పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరావు, పొదేం వీరయ్య, ఐటిడిఏ పిఓ. బి. రాహుల్....**

**రాష్ట్ర గీతం ఆలపించిన పదవ వార్డ్ మెంబర్ నిట్టా రాజు...**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 22,**భద్రాచలం గ్రామ పంచాయతీ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా కవి అందెశ్రీ రచించిన తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను 10వ వార్డు మెంబర్ నిట్టా రాజు ఆలపించగా సభా ప్రాంగణం హర్షధ్వానాల తో మార్మోగింది. ఒక గాయకునిగా తన జీవిత ప్రయాణాన్ని ప్రారంభించిన నిట్టా రాజు, నేటికీ తన మూలాలను మరవకుండా అదే మధురమైన గాత్రంతో ప్రజలను అలరించడం అభినందనీయమని ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు పేర్కొన్నారు. కొందరు ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత తమ గతాన్ని మరిచిపోతారని, కానీ నిట్టా రాజు మాత్రం ప్రజలతో తన అనుబంధాన్ని అలాగే కొనసాగిస్తూ గ్రామపంచాయతీ ప్రమాణ స్వీకారంలో కూడా తన గాత్రంతో అందరినీ ఆకట్టుకోవడం గౌరవించదగ్గ విషయమని అన్నారు. ఈ మధుర గాత్రం కలిగిన గిరిజన బిడ్డ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పెద్దలు, భద్రాచలం ప్రజలు ఆకాంక్షిస్తూ నిట్టా రాజును అభినందించారు.ఈ సందర్భంగా భద్రాచలం గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పూనెం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, 19వార్డు మెంబర్లు అధికారికంగా కొలువుదీరారు. గ్రామపంచాయతీ ఈవో చెరుకుమిల్లి శ్రీనివాస్ నూతన పాలకమండలిచే స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, ఐటిడిఏ పిఓ బి రాహుల్ హాజరై నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలిపారు.


## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 17 మంది సర్పంచ్ లకు ఘన సన్మానం...

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము.చౌదరి**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవిపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 22,**
తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి. శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి వ్యూహ చతురతతో మండల పరిధిలో మొత్తం 31 సర్పంచ్ స్థానాల్లో 17 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాకప్పి ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము.చౌదరి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచిన వారందరూ రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందేలా చూడాలని, గ్రామ ప్రజల హక్కులను అండగా నిలవాలని, ప్రజల గుండెల్లో సిస్తిర స్థానం పొంది రానున్న ఏ ఎన్నికలైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలిచే విధంగా పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జేవిఎస్ చౌదరి, పెదబాబు, పూణెశీ. శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండి . గౌస్ పాషా, గెలిచిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు అందించిన సేవలే శాశ్వతం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 22,**
ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు అందించిన సేవలు, చేసిన అభివృద్ధి శాశ్వతంగా నిలిచివుంటాయన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలో విద్యానగర్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించిన నూతన పాలకవర్గం, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలని కోరారు. గ్రామంలో సామాజిక సమతుల్యత, ఐక్యతను కాపాడుకోవడం పాలకవర్గ బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో పని చేస్తేనే ప్రజాప్రతినిధులకు శాశ్వత గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో పాలకవర్గం క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో రాజకీయాలకు తావులేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సర్పంచి భూక్య శాంతి శ్రీ, ఉప సర్పచి వాసిరెడ్డి మురళి, నూతన వార్డు సభ్యులు, స్థానికులు, అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన గుమ్మడి కృష్ణవేణి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 22,**
తాళ్ల గోమ్మూరు గ్రామ ప్రజలందరికి ధన్యవాదాలు తెలుపుతూ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన గుమ్మడి కృష్ణ వేణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో నన్ను నమ్మి నాకు ఓటు వేసినందుకు ప్రతీ ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలని తాళ్ల గోమ్మూరు గ్రామపంచాయతీని అభివృద్ధి చేసి తెలంగాణలోని ఉత్తమ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని తెలియజేసిన నూతన సర్పంచ్
నా ఈ ప్రయాణం లో నాతో నడిచిన ప్రతీ స్నేహితులకి గ్రామ యువకులకు కుటుంబ సభ్యులకి శ్రేయోభిలాషులకు కార్యకర్తలకి పేరు పేరున కృతజ్ఞతలు తెలియా చేసినా గుమ్మడి కృష్ణవేణి సర్పంచ్ తాళ్లగుమ్మూరు బర్గంపహాడ్ మండలం. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు ప్రజలు పాల్గొన్నారు

## పర్చ రామచంద్ర రావు నిసన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యుల.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలోని చిన్న మండవ గ్రామ నూతన. సర్పంచ్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులుఘనంగా సన్మానించారు .కార్యక్రమంలో జర్నలిస్టులు గుడిది పిచ్చయ్య , గుండ్ల రాంబాబు తంగిరాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకలు

**ఎంపికైన కార్పొరేట్ ఏరియా ఉత్తమ అధికారి, ఎన్సిడబల్యూఏ ఉద్యోగులు**



శ్రీ బి.శ్రీనివాస రావు
జిఎం(ఎక్స్ప్లోరేషన్)
ఎక్స్ప్లోరేషన్ డిపార్ట్మెంట్



శ్రీ డి.వి.వి.నాగేంద్ర ప్రసాద్
ఫిట్టర్,
సెంట్రల్ వర్క్ షాప్



శ్రీ కే.వేంకటేశ్వర ప్రసాద్,
సీనియర్ సిటి
టెక్నీషియన్, మెయిన్
హాస్పిటల్

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 22,**సింగరేణి ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా కార్పొరేట్ ఏరియాకు గాను ఉత్తమ అధికారి కేటగిరీ నందు బి. శ్రీనివాస రావు, జిఎం ఎక్స్ప్లొరేషన్ ను ఉత్తమ అధికారిగా ఉత్తమ ఎన్సిడబల్యూఏ ఉద్యోగి కేటగిరీ నందు కే.వేంకటేశ్వర ప్రసాద్, సీనియర్ సిటి టెక్నీషియన్, మెయిన్ హాస్పిటల్, డి.వి.వి. నాగేంద్ర ప్రసాద్, ఫిట్టర్, సెంట్రల్ వర్క్ షాప్ లను ఎన్సిడబల్యూఏ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగింది. వీరికి 23 డిసెంబర్ న కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయము నందు ఉదయం 9 గంటలకు జరుగు సింగరేణి ఆవిర్భావ దినోత్సవము వేడుకలలో ముఖ్య అతిధి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం జరుగును.

## మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 22,**
కొత్తగూడెం కార్పొరేషన్ 12 వ వార్డు, లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం. షేక్ అబ్దుల్ బాసిత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి జీవితానికి, గణిత శాస్త్రానికి విడదీయరాని సంబంధం ఉందని., అలాంటి గణిత దినోత్సవం సందర్భంగా ప్రపంచ స్థాయి గణిత శాస్త్రవేత్త. రామానుజన్ సేవలను గుర్తు చేసుకుంటూ, గణితాన్ని మానవాళికి మరింత ఉపయోగకరంగా ఉండేలా విద్యార్థులు కృషి చేయాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. గణిత శాస్త్రము పై పట్టుసాధించడం ద్వారా మీగతా సబ్జెక్టులు బాగా రాణించగలరని తెలిపారు. అర్థమైతే గణిత కన్న సులభమైన సబ్జెక్టు లేదని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు గణిత శాస్త్రం పై నిర్వహించిన వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రామానుజన్ జీవిత విశేషాలు, ఆయన సేవలను గురించి చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి పర్వీన్ సుల్తానా, గణిత ఉపాధ్యాయురాళ్ళు , నాజియా సుల్తాన నస్రత్, శిరిషా , తదితరులు పాల్గొన్నారు

# కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గం

**పల్లెల్లో మొదలైన పంచాయతీ పాలన**

**గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన లకావత్ నాక నాయక్.**




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్), డిసెంబర్ 22,** టేకులపల్లి మండలం గోలియా తండ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా లకావత్ నాక ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు.. పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ , స్పెషల్ ఆఫీసర్ సర్పంచ్ లకావత్ నాకా నాయక్ , ఉప సర్పంచ్ తేజవత్ రజిత, మరియు పాలక మండలి సభ్యులు చే ప్రమాణ స్వీకారం చేయించారు.. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉంటాయి అని తర్వాత గ్రామంలో సమస్యలు పరిష్కారం కోసం ప్రజలందరు కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం అన్ని విధాలా తన సహకారం ఉంటుందని గ్రామ అభివృద్ధి మాత్రమే లక్ష్యంగా పనిచేస్తానని అని మరే ఇతర అవసరాలు దానికి అవసరం లేదని అన్నారు.. గ్రామంలో ఏ సమస్య ఉన్న వార్డు సభ్యుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు , ప్రతివారం ప్రతి ఒక్క వార్డులో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటానని అన్నారు... ప్రతి వార్డులో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు . ప్రజలకి జవాబుదారిగా ఉంటామని అన్నారు... మిగిలిన దళిత బంధు పూర్తి అయ్యేలా చూస్తానని గ్రామంలో ప్రతి పేదవాడికి ఇల్లు వచ్చేలా చూస్తానని అన్నారు . అనంతరం గెలిచిన అభ్యర్థులను పూలమాలు శాలువలతో సత్కరించి సంబరాలు చేసుకున్నారు.... ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి ప్రశాంత్, తేజవత్ రజిత (ఉప సర్పంచ్), వార్డు సభ్యులు గుగులోతు రామచందర్, మూడు శోభన్, బానోతు నరేష్,జాటోత్ బద్రి, జాటోత్ బుజ్జి, గుగులోత్ ద్వాలి , మాలోత్ లైలా మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి...

# రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి...






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 22,**రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పాల్గొన్నారు.

సోమవారం హైదరాబాదు నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి 13, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు.

# ప్రకృతి పరిరక్షణపై అవగాహనతో పాటు జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధే ప్రధాన లక్ష్యం




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), డిసెంబర్ 22,**
ఏరు రివర్ ఫెస్టివల్ ఉత్సవాలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రకృతి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, జిల్లాలోని సహజ వనరులు, అటవీ సంపద ఆధారంగా పర్యాటక రంగాన్ని మరింతగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చంద్రగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఫారెస్ట్ వాక్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని ఫారెస్ట్ వాక్‌ను ప్రారంభించారు. అటవీ ప్రాంతాల గుండా సాగిన ఈ వాక్ యువతకు ప్రకృతితో నేరుగా మమేకమయ్యే అవకాశం కల్పించిందని కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతం కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి ప్రశాంతంగా సమయం గడపడానికి అనువైన మంచి పిక్నిక్ స్పాట్‌గా, అలాగే పర్యటించడానికి అద్భుతమైన సహజ ప్రదేశమని తెలిపారు. అడవులు, కొండలు, సెలయేర్లు, సహజ వృక్ష సంపద కలగలిసి ఉన్న ఈ ప్రాంతం భవిష్యత్తులో జిల్లాకు ప్రధాన పర్యాటక కేంద్రంగా ఎదిగే అన్ని అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

ఇలాంటి సహజ సుందర ప్రాంతాలను యువత పెద్ద సంఖ్యలో సందర్శించి, వాటి విశిష్టతను సమాజంలోని ఇతరులకు తెలియజేస్తూ పర్యాటకంగా అభివృద్ధి చెందే విధంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు.

ఫారెస్ట్ వాక్ సందర్భంగా పాల్గొన్న యువత అడవిలోని సహజ అందాలు, సెలయేర్లు, వెదురు గుంపులు, వివిధ రకాల పండ్లు, ఔషధ మొక్కలు, వృక్షజాలం, జీవ వైవిధ్యానికి సంబంధించిన అంశాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో అడవుల పాత్ర ఎంత కీలకమో ఈ వాక్ ద్వారా అవగాహన కలిగిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాల్గొన్న యువత హస్తల వీరన్న స్వామి దర్శనం చేసుకొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని ముగించారు.

ప్రకృతి, ఆధ్యాత్మికత రెండూ కలిసిన ఈ కార్యక్రమం యువతకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రకృతిని కాపాడుకుంటూ అభివృద్ధి సాధించడమే లక్ష్యమని, ఇందుకు యువత భాగస్వాములు కావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, అటవీ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఎన్ సీ సి మరియు ఎస్ ఎస్ ఎస్ వాలంటీర్లు, వివిధ కళాశాలల విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మరోమారు మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి

**జర్నలిస్టుల హక్కులకు కార్యాచరణ రూపం**

**48 గంటల్లోనే అక్రిడిటేషన్లపై జీవో జారీ**




**సికె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం: మాట ఇచ్చిన వెంటనే కార్యాచరణకు దిగడం, ప్రకటించిన హామీని ఆలస్యం లేకుండా అమలు చేయడం ఇదే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలనా శైలి అని మరోమారు రుజువైంది. ౹ఔజీఖీ ఖమ్మం జిల్లా మహాసభ వేదికగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ పొందేందుకు అవసరమైన విధివిధానాలపై పది రోజుల్లో జీవో జారీ చేస్తాం అని ప్రకటించిన మంత్రి ఆ మాటకు మరింత విలువ చేకూర్చుతూ 48 గంటలు గడవక ముందే జీవోను విడుదల చేయించారు. ఈ వేగవంతమైన నిర్ణయం జర్నలిస్టుల హక్కుల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు, మీడియాపై ఉన్న గౌరవానికి స్పష్టమైన నిదర్శనంగా నిలిచింది. ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ అంశానికి స్పష్టత రావడంతో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.మంత్రి పొంగులేటి ఇచ్చిన హామీ మాటలకే పరిమితం కాకుండా విధానాలుగా మారడంపై జర్నలిస్టు సంఘాల బాధ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాటచర్య మధ్య అంతరం లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్న మంత్రి తీరు ప్రశంసనీయం. ఇది జర్నలిస్టుల భవిష్యత్తుకు భరోసా" అని వారు వ్యాఖ్యానించారు. మీడియా సంక్షేమాన్ని పాలనా అజెండాలో ముందువరుసలో ఉంచుతూ, సమస్యలకు పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ నిర్ణయంతో మరోమారు జర్నలిస్టుల విశ్వాసాన్ని సంపాదించుకున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులని పంపిణీ చేసిన నూతన సర్పంచ్..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** రేపల్లెవాడ గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ మడిపల్లి అంబిక మరియు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం మరియు అదేవిధంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నూతన సర్పంచ్ మడిపల్లి అంబిక చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది 1, సామినేని పార్వతమ్మ 37500, 2, ఆడపు నాగమణి నాగమణి 28000, 3, మడిపల్లి సంధ్యారాణి 23500 మొత్తం 89 వేల రూపాయలు

## నూతనంగా నాగులవంచ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన నారగాని రాంబాయి శ్రీనివాస్ గౌడ్ కు సన్మానించిన గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్న గౌడ్


**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలో ఈ కార్యక్రమం లో డా.నారగాని రామ్ ప్రసాద్ గౌడ్ అంబటి వెంకటేశ్వర్లు గౌడ్ పొలంపల్లి నాగరాజు గౌడ్, ఆదార్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కుక్కల నాగేశ్వరావు గౌడ్, బీసీ సంఘం ఖమ్మం వర్కింగ్ ప్రెసిడెంట్ పర్చగాని శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన వచ్చావాయి పద్మ జానకిరాములు గౌడ్ ని సన్మానించిన గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్న గౌడ్





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలో పందిల్లపల్లి నూతన సర్పంచి వత్సవాయి పద్మ సన్మానం ఈ కార్యక్రమం లో పొలంపల్లి నాగరాజు గౌడ్, ఆదార్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కుక్కల నాగేశ్వరావు గౌడ్, బీసీ సంఘం ఖమ్మం వర్కింగ్ ప్రెసిడెంట్ పర్చగాని శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...